సిఎం కార్యక్రమానికి సంబంధించి సభాస్థలి ఏర్పాట్లు, బారికేడ్లు, వాహనాల పార్కింగ్, పారిశుధ్యం తదితర ఏర్పాట్లపై అధికారులతో మంత్రి సురేష్ చర్చించి తగిన సూచనలు జారీ చేశారు. డిఆర్డీఏ పీడీ హరిహరనాథ్, డిపిఒ కేశవరెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# కోర్టులో కాల్పులు

## బుల్లెట్ గాయాలతో గ్యాంగ్‌స్టర్ సంజీవ్ మృతి
### లాయర్ దుస్తుల్లో వచ్చి కాల్పులు జరిపిన దుండగులు
### ఇద్దరు పోలీసులు, ఓ మహిళ, బాలికకు గాయాలు
### లక్నోలో దారుణ ఘటన

**లక్నో, జూన్7:** ఉత్తరప్రదేశ్‌లో దారుణం చోటుచేసుకుంది. కోర్టు ఆవరణలోనే గ్యాంగ్‌స్టర్‌ను ప్రత్యర్థులు కాల్చి చంపారు. లాయర్ దుస్తుల్లో వచ్చిన ఓ వ్యక్తి హత్యకేసులో నిందితుడి ఉన్న సంజీవ్‌జీవి అనే గ్యాంగ్‌స్టర్‌పై కాల్పులు జరిపాడు. ఈ కాల్పుల్లో సంజీవ్ జీవా అక్కడిక్కడే దుర్మరణం పాలయ్యాడు. లాయర్ దుస్తులు ధరించి వచ్చిన దుండగుడు ఒక్కసారిగా కాల్పులకు తెగబడినట్లు ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. దీంతో అక్కడ ఉన్న వారు అంతా ఏం జరుగుతుందో తెలుసుకునే లోపే సంజీవ్ జీవా కుప్పకూలిపోయాడు. ఈ ఘటనలో అక్కడే ఉన్న మరికొంతమంది కూడా గాయపడినట్లు అధికారులు వెల్లడించారు. లక్నో సివిల్ కోర్టు ముందు ఈ ఘటన చోటు చేసుకుంది. గ్యాంగ్‌స్టర్ అతీక్ అహ్మద్ అతని సోదరున్ని కాల్చి చంపిన 2 నెలలకే అలాంటిదే మరో సంఘటన చోటు చేసుకోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కాల్పుల్లో చనిపోయిన ముక్తార్ అన్సారీతో గ్యాంగ్‌స్టర్ సంజయ్‌జీవాకు సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు తెలిపారు.

బిజెపి ఎమ్మెల్యే బ్రహ్మదత్ ద్వివేది హత్యకేసులో ముక్తార్ అన్సారీ ప్రధాన నిందితుడిగా ఉండగా సంజయ్ జీవా రెండో నిందితుడిగా ఉన్నాడు. ఈ హత్యకేసు విచారణలో భాగంగా పోలీసులు సంజీవ్ జీవాను బుధవారం కోర్టుకు తీసుకువచ్చారు. ఈ క్రమంలోనే కాల్పులు చోటు చేసుకున్నాయి. కాల్పుల తర్వాత దుండగులు అక్కడి నుంచి పరారైనట్లు పోలీసులు వెల్లడించారు. ఈ కాల్పుల్లో పక్కన ఉన్నవారికి కూడా గాయాలైనట్లు తెలుస్తోంది. కోర్టు హాలు సమీపంలోనే ఈ సంఘటన మధ్యాహ్నం 3.30 గంటలకు జరిగింది. వెనుక వైపు బుల్లెట్ గాయాలయ్యాయి. ఇద్దరు పోలీసులు కూడా గాయపడ్డారు. ప్రస్తుతం వారిప్రాణాలకు ముప్పులేదు. ఒకమహిళ ఆమె చిన్నపిల్లకూడా గాయాల పాలయినట్లు తేలింది. సంజీవ్‌జీవాను ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు చనిపోయినట్లు ధృవీకరించారని లక్నో పోలీస్ జాయింట్ సిపి ఉపేంద్ర అగర్వాల్ వెల్లడించారు. దాడికి పాల్పడిన నిందితుడినికూడా అరెస్టుచేసినట్లు తెలిపారు.

నిందితుడితోపాటు మరికొందరు ఆతనికి మద్దతుగా వచ్చారు. వీరిలో ఒకరిని పట్టుకుని న్యాయవాదులు పోలీసులకు అప్పగించారు. గ్యాంగ్‌స్టర్ సంజీవ్ ఆకుపచ్చరంగు టీష్టు, నీలిరంగుడెనిమ్స్ ధరించి వచ్చాడు. లక్నోలోని కైసర్‌బాగ్ ప్రాంతంలో ఉనన స్థానిక కోర్టుకు తీసుకువచ్చారు. కోర్టు హాలులోకి ప్రవేశిస్తుండగానే ఆతనిపై కాల్పులుజరిపారు. సంజీవ్ జీవాపై డజనుకుపైగా క్రిమినల్‌కేసులు నమోదయి ఉన్నాయి. రాష్ట్రంలో అనేక క్రిమినల్ సిండికేట్లను కూడా నడిపాడు. కొన్నేళ్లపాటు జైలులో ఉన్నాడు. ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో 50కిపైగా క్రిమినల్‌కేసులున్నట్లు పోలీసులు తెలిపారు. తూర్పు ఉత్తరప్రదేశ్ ప్రాంతంలో కొందరు ప్రముఖ గ్యాంగ్‌స్టర్లతో సంబంధాలున్నాయి. వారిలో ముక్తార్ అన్సారీ కూడా ఒకరు. అయితే పోలీసు తనిఖీలను తప్పించుకుని రివాల్వర్‌తో కోర్టుగదిలోకి ఎలా రాగలిగాడన్నది అంతుబట్టకుండా ఉంది. ఆదిశగా కూడా పోలీసులు దర్యాప్తుచేస్తున్నారు.

## హజ్‌యాత్రను ప్రారంభించిన డిప్యూటీ సిఎం అంజాద్ బాషా



బుధవారం నంబూరులోని మదర్సా నుంచి హజ్ యాత్రకు బయలుదేరి బస్సును జెండా ఊపి ప్రారంభించిన డిప్యూటీ సిఎం అంజాద్‌బాషా

**గుంటూరు, జూన్ 7, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం గుంటూరుజిల్లా నంబూరులోని సిరాజుల్ ఉలూమ్ మదర్సాలో ఏర్పాటుచేసిన తాత్కాలిక హజ్ హౌస్ నుంచి బుధవారం ఉదయం మొదటి రోజు హాజీల బస్సును డిప్యూటీ సిఎం, మైనారిటీ సంక్షేమశాఖ మంత్రి అంజాద్ బాషా, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ జకీయా ఖానం, ఎపి హజ్ కమిటీ చైర్మన్ బద్వేల్ షేక్ గౌసుల్ అజామ్, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, గుంటూరు 'పశ్చిమ' ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా, పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య , మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ బాషా పచ్చజెండా ఊపి ప్రారంభించారు. గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం టెర్మినల్ చేరుకున్న పిదప 170 మంది ప్రయాణికులు విమానంలో సౌదీ అరేబియాలోని జెద్దాకు బయలుదేరి వెళ్లారు. 41 రోజుల పవిత్ర హజ్ యాత్రను ముగించుకుని మదీనా నగరం నుంచి హాజీలు విజయవాడకు చేరుకుంటారు. ఈకార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీమ్ అహ్మద్, రాష్ట్ర మైనారిటీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారులు జియాఉద్దీన్, డిఎస్ హాబిబుల్లా, ముఫ్తీ సయ్యద్‌షా, గుంటూరు వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ ముక్తియార్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## మహిళపై అత్యాచారయత్నం

**కందుకూరు(నెల్లూరు),జూన్7,ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కందుకూరులో మంగళవారం అర్ధరాత్రి ఓ మహిళపై ముగ్గురు అగాంతకులు అత్యారానికి ప్రయత్నించబోయారు. సమీపంలో ఉన్న పెట్రోల్ బంక్‌లోని పనిమనుషులు పట్టుకుని నిరోధించి వారిని చితకబాది పోలీసులకు అప్పగించారు. అర్ధరాత్రి 11గంటల సమయంలో పామూరు రోడ్డులో బస్సు కోసం వేచియున్న మహిళను ముగ్గురు వ్యక్తులు గమనించి కాపుకాసారు. ఊర్లకు వెళ్లే ట్రిపుల్ ఆటోలా వచ్చి ఆ మహిళను ఎక్కించుకున్నారు. ఏ ఊరు అని అడిగి మాచవరం వైపు ఆటోను పోనించారు. ఊరి బయట ఉన్న పెట్రోల్ బంకు వద్ద ఆపి వారి మనసులో ఉన్న కర్కస బుద్ధిని బయటపెట్టారు. ఆమెను బలవంతంగా దించి నిర్మానుష్య ప్రదేశంలో బలత్కారానికి తెగబడ్డారు. చీకట్లో అలజడులు, కదలికలకు గమనించిన పెట్రోల్ బంకు వర్కర్లు దగ్గరకు వెళ్లి ముగ్గురు వ్యక్తులను పట్టుకుని చితకబాది పోలీసులకు సమాచారం అందించారు. ముగ్గురిని అదుపులోకి తీసుకుని పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విజయవాడ మీదుగా వెళ్లే పలు రైళ్లు 9వరకు రద్దు

**విజయవాడ,జూన్7, ప్రభాతవార్తప్రతినిధి:** ఒడిశా రైలు ప్రమాద ఘటన నేపథ్యంలో పలు ట్రైన్స్ రద్దును ఈ నెల 9వ తేది వరకు కొనసాగిస్తున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. నెంబరు 22831 హవ్‌డా-శ్రీసత్యసాయి ప్రశాంతి నిలయం 12839 హవ్‌డా- చెన్నయి సెంట్రల్, తాంబరం-సంత్రాగచ్చి, 22503 కన్యాకుమారి- దిబ్రూగడ్, 12864 బెంగుళూరు- హవ్‌డా,2288 బెంగుళూరు -హవ్‌డా, 22832 శ్రీసత్యసాయి ప్రశాంతినిలయం- హవ్‌డా 18048 వాస్కోడిగామా-షాలిమార్,12503 బెంగుళూరు -అగర్తలా -హవ్‌డా, 18048 వాస్కోడిగామ-షాలిమార్,12503 బెంగుళూరు- అగర్తలా రైళ్లు రద్దయ్యాయి, ఆయా ప్రాంతాలకు వెళ్లాల్సిన నేటి రైళ్లు రద్దు అయ్యాయి.

## మహారాష్ట్రవాసులకు తిరుమల బాలాజీ ఆశీస్సులు
### నవీముంబైలో వెంకన్న ఆలయనిర్మాణానికి భూమిపూజ



**తిరుమల,జూన్ 7ప్రభాతవార్తప్రతినిధి:** మహారాష్ట్రప్రజల చిరకాల కోరికను నెరవేర్చి మనల్ని ఆశీర్వదించడానికి తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి(బాలాజీ) నవీముంబైలో కొలువుదీరనున్నారని మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే సంతోషం వ్యక్తం చేశారు. 'వేంకటరమణా గోవిందా' అంటూ ముఖ్యమంత్రి షిండే రాబోయే రోజుల్లో ముంబైలోనే శ్రీబాలాజీ దర్శనం చేసుకునే అదృష్టం మహారాష్ట్ర ప్రజలకు లభించనుందని చెప్పారు. నవీముంబైలోని ఉల్వేలో మహారాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 10 ఎకరాల స్థలంలో వందకోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి బుధవారం ఉదయం మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే, ఉప ముఖ్యమంత్రి దేవేందర్‌ఫడ్నవీస్, రేమాండ్స్‌సంస్థ అధినేత గౌతమ్‌సింఘానియా, టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, టిటిడి బోర్డు సభ్యులు మిలింద్‌నర్వేకర్, అమోల్‌కాలే,రాజేశ్‌శర్మ, సౌరభ్‌బోరా, సిడ్కోవిసి డాక్టర్ సంజయ్‌ముఖర్జీ, టిటిడి ఎస్ఇ జగదీశ్వర్‌రెడ్డి,మహారాష్ట్ర అధికారులు పాల్గొన్నారు.

తిరుమలలో ఉన్న శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం తరహాలోనే నవీముంబైలో బాలాజీ ఆలయం నిర్మాణం జరగనుందని చైర్మన్ సుబ్బారెడ్డి వెల్లడించగా, దివ్యకార్యంలో భాగంకావడం నా అదృష్టమని గౌతమ్‌సింఘానియా తెలిపారు. తిరుమలకు వెళ్లి బాలాజీని దర్శించుకునే అదృష్టం అందరికీ ఉండదని, అందుకే అలాంటి భక్తుల కోసం ముంబైలోనే బాలాజీ ఆలయం రానుందన్నారు. ముంబై ట్రాన్స్‌హార్బర్ లింక్‌లోని 22 కిలోమీటర్లు పొడవైన సింగిల్ బ్రిడ్జి త్వరలో మహాలక్ష్మి ఆలయానికి అనుసంధానించబడుతుందన్నారు. ఈ పనులన్నీ బాలాజీ ఆశీర్వాదంతో జరుగుతున్నాయని మహారాష్ట్ర సిఎం, ఉపముఖ్యమంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. ఇక్కడ ఆలయ నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వం పూర్తిసహాయ సహకారాలందిస్తుందని తెలిపారు. అందరి సహకారంతో ఆలయాన్ని అత్యంత వేగంగా నిర్మిస్తామన్నారు. అనంతరం మహారాష్ట్ర సిఎం షిండే,ఉపముఖ్యమంత్రి ఫడ్నవీస్, రేమాండ్స్‌అధినేత సింఘానియాలను శ్రీవారి పుష్పప్రసాదం చిత్రపటం,ప్రసాదాలతో సత్కరించారు.

## సిపిఎస్ రద్దు అపోహాలు మాత్రమే
### ఉద్యోగులకు ఒపిఎస్ కావాలి
### టిటిడి చీర్ల కిరణ్ డిమాండ్



**తిరుమల, జూన్ 7ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో గత నాలుగుసంవత్సరాలుగా సిపిఎస్ రద్దుచేసి పాతపెన్షన్ పున:ప్రవేశపెట్టాలని నాలుగు లక్షలమంది ఉద్యోగులు అడుగుతుంటే బుధవారం ఉదయం మంత్రివర్గ సమావేశంలో ఓపిఎస్ రద్దుచేసి, జిపిఎస్ అమలుచేస్తున్నామని చెప్పిన ప్రకటన అవాస్తవమని, సిపిఎస్ రద్దుచేయలేదని టిటిడి ఉద్యోగుల సంక్షేమసంఘంనేత,రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగుల నేత చీర్లకిరణ్ తెలిపారు. అయితే ఉద్యోగులు కోరుకుంటున్నది ఓపిఎస్ కావాలనిడిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దయినట్లు సామాజికమాధ్యమాల్లో వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమన్నారు. గత కొన్నేళ్లుగా సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ కావాలని 4లక్షలమంది ఉద్యోగులు అడుగుతుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. సిపిఎస్ స్థానంలో జిపిఎస్ తో ఎరుగైన స్కీంను ఇస్తామని ప్రభుత్వం చెబుతున్న మాటలు ఉద్యోగులకు నష్టమేనని అన్నారు. విలీనం అయిన ఆర్టీసి, సచివాలయ ఉద్యోగులతో కలసి 4లక్షల మంది లక్షలాదికళ్ళతో ఎదురుచూస్తున్న ఒకేఒక ఓపిఎస్ కావాలని డిమాండ్ చేశారు. ఛత్తీస్‌ఘడ్, రాజస్థాన్, జార్ఖండ్ రాష్ట్రాలలో సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్‌ను అమలుచేశారన్నారు.

తమిళనాడు, కర్నాటక, ఢిల్లీ తదితర రాష్ట్రాలలో సిపిఎస్ రద్దుకోసం కార్యాచరణ జోరుగా సాగుతోందన్నారు. సిపిఎస్‌ను రద్దుచేసిన మొదటి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ చరిత్రకెక్కుతుందని అనుకుంటే సిపిఎస్‌ను రద్దుచేయకపోగా దాని స్థానంలో జిపిఎస్ డిమాండ్ చేయడం మంచిది కాదన్నారు. రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు ఓపిఎస్ ఒకటే కావాలని, పాత పెన్షన్‌నుతక్షణమే అమలు చేయాలని, జిపిఎస్‌ను వెనక్కుతీసుకోవాలని చీర్ల కిరణ్ డిమాండ్ చేశారు.

ఈ ప్రపంచంలో రోత పుట్టించే దుర్మార్గాలు ఎక్కువగా మాటల మూలంగానే జనిస్తాయి.

-బర్క్

# ఆకస్మిక నిరసనలతో జనం పాట్లు!

ఎందరో నాయకులు, మహానుభావులు ఆత్మబలిదానంతో త్యాగాలతో నిర్విరామకృషితో సాధించిపెట్టిన సమ్మె, ధర్నాలాంటి నిరసన కార్యక్రమాలు జరిపే హక్కు సామాన్యుల జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. ఒక నియమ నిబంధనలంటూ లేకుండా ఎవరికి వారు ఎక్కడ పడితే అక్కడ, ఎప్పుడు పడితే అప్పుడు ఈ కార్యక్రమాలు చేపడుతుండడంతో సాధారణ ప్రజలు అల్లాడిపోతున్నారు. అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం ముందుగా ప్రకటించి సమ్మెలు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించడంలో కొంత అర్థం ఉంది. చర్చల ద్వారా తమ సమస్యలు పరిష్కారం కానప్పుడు మరో దారి లేనప్పుడు సమ్మె మార్గాన్ని ఎంచుకోవడంలో తప్పు లేకపోవచ్చు.కానీ చెప్పాపెట్టకుండా ఆకస్మికంగా ఇలాంటి కార్యక్రమాలు చేపడితే సాధారణ ప్రజలు ఎంతటి ఇబ్బందులకు గురవుతున్నారో పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ఈ సంస్కృతి గతంలో నగరాల్లోనే ఉండేది. ఇప్పుడు గ్రామాలకు కూడా పాకిపోయింది. తమ గ్రామంలో వీధి లైట్లు వెలగడం లేదనో, మురికి కాలువలు నిర్మించలేదనో రోడ్లపైకి వచ్చేస్తున్నారు. గంటలతరబడి మామూలు రోడ్లపైనే కాదు ఏకంగా జాతీయ రహదారులపై కూడా ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారు. ఇందువల్ల ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. అత్యవసరంగా ఆస్పత్రికి వెళ్లేవారు, సుదూర ప్రాంతాలకు వెళ్లేందుకు టిక్కెట్లు ఎంతోముందుగా బుక్ చేసుకొని సకాలంలో రైల్వేస్టేషన్‌కు చేరుకోవాలనుకునేవారు, విమాన ప్రయాణికులు, కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు, విద్యార్థులు ఇలా ఒక్కరేమిటి రాస్తారోకోలో ఇరుక్కున్న దేశవ్యాప్తంగా లక్షలాది మంది పడే మానసిక ఒత్తిడి వర్ణనాతీతం. గతంలో కేరళ హైకోర్టు సుప్రీంకోర్టు కూడా ఈ ఆకస్మిక ఆందోళనల పట్ల అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. ఇక ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయినప్పుడు ఇలాంటి సంఘటనలు జరుగుతుంటాయి. ఈ సమ్మెలు, నిరసన కార్యక్రమాల ఆవిర్భావానికి ఎంతో సుదీర్ఘచరిత్ర ఉంది. 1858లో దేశంలో బ్రిటిష్ ప్రత్యక్షపాలన ప్రారంభం కావడంతో భారతీయ కార్మికుల కోసం 1859లో వర్క్‌మెన్ బ్రీచ్‌ఆఫ్ యాక్ట్, 1881లో ఫ్యాక్టరీ చట్టాలు అమలులోకి వచ్చాయి. ఇది భారతదేశానికి సంబంధించినంత వరకు తొలికార్మిక చట్టం. దీంతో కార్మికులకు కొంత స్వేచ్ఛ లభించినా ఆశించినమేరకు పరిస్థితులు మెరుగుపడలేదు. 1890లో బెర్లిన్‌లో జరిగిన అంతర్జాతీయ కార్మిక మహాసభ భారతదేశంలో ఉన్న కార్మికుల పరిస్థితులను మెరుగుపరచాలని తీర్మానించింది. అప్పటికీ చట్టపరంగా సంఘాలు ఏర్పాటు చేసుకునే అవకాశం లేకపోయినా లోకమాన్యబాలగంగాధర్ తిలక్‌కు బ్రిటిష్ పాలకులు ప్రవాస శిక్ష విధించడంతో ముంబాయిలో కార్మికలోకం సంఘటితమై తీవ్ర నిరసన తెలిపింది. ఆ నిరసన సమ్మెతో సంఘటితం కావడం ఆరంభమైంది. ఆ తర్వాత ధరలు విపరీతంగా పెరిగినా, జీతాలు పెంచకపోవడంతో 1919లో దేశంలో మొదటిసారి వేతనాల కోసం సమ్మె ప్రారంభించారు.1920 ట్రేడ్‌ఆఫ్ డిస్ప్యూట్ యాక్ట్ అమలులోకి వచ్చింది. అదే యేడాది అక్టోబరు 30న లాలలజపతిరాయ్ నాయకత్వంలో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏర్పాటయింది. 1926లో కొత్త కార్మిక చట్టానికి రూపకల్పన చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇదేచట్టం పారిశ్రామిక వివాదాల చట్టంగా రూపాంతరం చెంది ఎన్నో మార్పులు, చేర్పులు చేశారు. ఇలా ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా సమ్మె ఇతర నిరసన కార్యక్రమాలు చేపట్టే హక్కులులభించాయి. కానీ ఆనాటి సమ్మెలకు, నిరసనలకు ధర్నాలకు ప్రజా మద్దతు ఎంతోఉండేది. రానురాను పరిస్థితి మారిపోతున్నది. ఈ హక్కును కొందరు దుర్వినియోగం చేస్తున్నారే మోననిపిస్తున్నది. నలుగురు కూడి సొంత సమస్యల కోసం రాస్తారోకోలు నిర్వహించే పరిస్థితులు ఏర్పడ్డాయి. గత యేడాది ఆకస్మిక ఆందోళనల్లో ప్రధానమంత్రి కూడా ఇరుక్కుపోయిన సంఘటన చోటు చేసుకున్నది. గత యేడాది జనవరి మొదటివారంలో పంజాబ్‌లో ఒక కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్నమోడీకి అనూహ్య పరిణామం ఎదురైంది. బహుశ భారతదేశ చరిత్రలో ఏ ప్రధానికి అలాంటి అనుభవం జరిగి ఉండకపోవచ్చు. పంజాబ్‌లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు బఠిండా విమానాశ్రయంలో దిగి అక్కడి నుంచి హెలికాప్టర్‌లో ఫిరోజ్‌పూర్‌లోని ఉసేనివాలాకు వెళ్లాల్సి ఉంది. హెలికాప్టర్ ప్రయాణానికి వాతావరణం సహకరించకపోవడంతో రోడ్డుమార్గంలోనే ప్రధాని బయలుదేరారు. మరో ముప్పై నిమిషాల్లో ప్రధాని కాన్వాయ్ గమ్యస్థానానికి చేరుకుంటున్న దశలో అకస్మాత్తుగా వందమందికిపైగా రైతులు కాన్వాయ్‌ని అడ్డుకున్నారు. ఎంతకీ పరిస్థితి మెరుగుపడకపోవడంతో పావుగంటపైనే రోడ్డుపైనే వేచి చూసిన ప్రధానితిరిగి విమానాశ్రయం చేరుకొని కార్యక్రమాలు రద్దుచేసుకొని ఢిల్లీ వెళ్లిపోయారు. ఈ సంఘటనపై కేంద్రహోంశాఖ తీవ్రంగానే స్పందించింది. ఆ దర్యాప్తు ఏమైందో ఇప్పటికీ తెలియదు. దేశప్రధానికి ఇలాంటి పరిస్థితి ఎదురైతే మామూలు ప్రజల సంగతి ఏమిటి? తమ సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడంలో ఎలాంటి తప్పులేదు. దానికో పద్ధతిఉండాలి. దాన్ని ఆచరించాలి. అంతేకానీ తమ ఇష్టానుసారంగా ఎప్పుడు పడితే అప్పుడు రహదారులపైకి వచ్చి గంటల తరబడి రాస్తారోకోలు చేస్తామనడం సమంజసంకాదు. ప్రజలను ఇబ్బందిపెట్టడం ఏరకంగా న్యాయం కాదు. ప్రజల్లో ఈ ఆకస్మిక రాస్తారోకోల పట్ల అసహనం పెరుగుతున్నది. వినడానికి కటువుగా అన్పించినా ఇది వాస్తవం.

ప్రపంచాన్ని మార్చదలచినవాడు ముందుగా తనను తాను మార్చుకోవడం నేర్చుకోవాలి.



సోక్రటీస్

మార్పు చెందడానికి మార్గాలు లేని రాజ్యం జీవన వనరులు లేని రాజ్యం వంటిది.



ఎడ్మండ్ బర్క్

## ప్రజావాక్కు



### రాజకీయాలకు దూరంగా ఉండాలి

దేశం బాగుపడాలంటే ఏరాజకీయవాది విద్యార్థుల జోలికి పోకూడదు. విద్యార్థులు కూడా తమ చదువు పూర్తి అయ్యేవరకు చదువు తప్ప మరొక సంగతిని పట్టించుకోకూడదు. విజ్ఞాన సంపదలో నిమగ్నులై, భావిపౌరులుగా శిక్షణ పొందేంతవరకు రాజకీయాల్లో పాల్గొనడం, రాజకీయనాయకుల ఆదేశాల ప్రకారం ప్రదర్శనలో పాల్గొనడం విద్యార్థులకు మంచిదికాదు. విద్యార్థులు రాజకీయాలకు దూరంగా ఉంటూ, చదువు మీద దృష్టి పెట్టడం వల్ల తమలోతాము ఐక్యతతో, సోదరభావంతో తమ చదువుకు ఏమాత్రం అంతరాయం లేకుండా పూర్తి చేసుకోగలుగుతారు. ఇలా చదువు పూర్తిచేసుకున్న విద్యార్థులు తరువాత ఏ రాజకీయ పార్టీలో చేరినా, దేశాన్ని ప్రగతిపథంలో నడిపించగలవారవుతారు.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### రైల్వేల్లో ఖాళీలను భర్తీ చేయాలి

ఇండియన్ రైల్వేలో దాదాపు మూడు లక్షలకుపైగా ఉద్యోగాలు ఖాళీగా పడి ఉన్నాయి. ఏటికేడు ఈ సంఖ్య పెరుగుతూపోతోంది. అలాగే రైల్వేలో రక్షకదళం అయిన ఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్, ఎస్సైలాంటి పోస్టులు వేలకు వేలు ఖాళీగా పడిఉన్నాయి. వీటిని భర్తీ చేయక దాదాపు ఐదు సంవత్సరాలు కావస్తోంది. ఆర్‌ఆర్‌బి, ఆర్‌ఆర్‌సి బోర్డు నుంచి రిక్రూట్మెంట్ జరపడం లేదు. ఫలితంగా ఉన్న ఉద్యోగులపై పనిభారం పెరుగుతోంది. ప్రభుత్వంమాత్రం ఖజానా నింపుకోవడానికి ప్రయత్నం చేస్తోంది. కానీ ఖాళీగాపడి ఉన్న ఉద్యోగాల భర్తీనిగాలికి ఒదిలేసింది. ఫలితంగా రైలుప్రమాదాలు జరిగి అధిక ప్రాణనష్టం సంభవిస్తోంది. ప్రభుత్వం వెంటనే ఉద్యోగులపై పని ఒత్తిడి తగ్గించి, ఉద్యోగాలను భర్తీ చేసి రైలు ప్రమాదాలను నిలువరించాలి.

-బిల్లు కుళ్లాయప్ప, సత్యసాయిజిల్లా

### లొసుగుల పాలనకు పరదాలు!

పోలవరం ప్రాజెక్టువద్ద మీడియాపై ఆంక్షలు, విశాఖ రుషికొండ అక్రమాలు చూడకుండా ప్రతిపక్షాలపై నిర్బంధాలు, ఇకముఖ్యమంత్రి గారిపర్యటనలో విధిస్తున్నఆంక్షలు ప్రత్యేకంగాచెప్పనవసరంలేదు. ప్రజాభిమానం చూరగొన్న నేతకు ఇన్ని నిర్బంధాలువిధిస్తున్నాయంటే అర్థం ఏమిటి? పాలన వైఫల్యాలుప్రజలకు తెలియకూడదన్న భయమే ఈ నిర్బంధకాండకు అసలు కారణం! ఈ పోకడలు చూస్తుంటే అసలురాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదు అని చెప్పాల్సి వస్తుంది. ప్రతిదానికి గగ్గోలుపెట్టిన మేధావులుపెదవివిప్పడం లేదు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఎరువులపై సబ్సిడీ తగ్గింపు

పోషక విలువలుగల ఎరువులపై ఇస్తున్న సబ్సిడీని తగ్గించాలని కేంద్రం నిర్ణయించడం రైతుల పాలిట ఆశని పాతం. రుతుపవనాల రాక ఆలస్యమవుతుందన్న వార్తలు రైతుల్లో గుబులు పుట్టిస్తున్న తరుణంలో ఇటువంటి నిర్ణయం వెంటనే ఉపసంహరించుకోవాలి. ప్రభుత్వ నిర్ణయంవలన ఎరువుల ధరలు పెరుగుతాయి. రైతులు ప్రకృతివైపరీత్యాల వల్ల విపరీతంగా నష్టపోతున్నారు. ముఖ్యంగా అకాలవర్షాలు, వర్షాభావపరిస్థితుల వలన రైతులకు పెట్టుబడి వ్యయం కూడా లభించడం లేదు. ఎరువుల వాడకం అధికం కావడం వల్ల రైతుల పెట్టుబడి వ్యయం బాగా పెరిగిపోయింది. నీటి సౌకర్యాలు పెరిగినా ఆ మేరకు ఎరువులు, క్రిమిసంహారక మందుల వ్యయం తడిసి మోపెడు కావడం వల్ల రైతులకు వ్యవసాయం గిట్టుబాటుకావడం లేదు. సంప్రదాయక పద్ధతులను పాటించాలని రైతులకు వ్యవసాయ నిపుణులు ఎంత నచ్చచెప్తున్నారు. వారు ఆధునిక పద్ధతుల పేరిట ఎరువుల వాడకానికే ప్రాధాన్యం ఇస్తున్నారు.

-సి.హెచ్.సాయిప్రతాప్, శ్రీకాకుళం

### కట్టిన పన్నులు ఏమవుతున్నాయి?

ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కడుతుంటే మీడియాకు వచ్చిన ఇబ్బంది ఏమిటని పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ప్రశ్నిస్తున్నారు. నిజంచెప్పాలంటే గతంలో లేని పన్ను ఇప్పుడు ఎందుకు చెల్లించాలని ప్రజలు ప్రశ్నిస్తున్నారు! అసలు ఆ చెత్త పన్ను లక్ష్యం ఏమిటి? కట్టిన పన్నులు ఏమవుతున్నాయి. అనే మీడియా ప్రశ్నిస్తున్నది. అది మీడియా బాధ్యత. మీడియాలో వచ్చిన కథనాలకు కార్యదర్శి ఎదురు ప్రశ్నలు బాధ్యతారాహితం అని చెప్పాలి. ప్రజాస్వామ్యవ్యవస్థలో మీడియాపాత్ర కీలకం అన్న మౌలిక అంశాన్ని పరిగణనలోకి తీసుకోకపోవడం వారి దురహంకారాన్ని తెలియచేస్తున్నది.

-జి.భారతి, ఏలూరు, ఏలూరుజిల్లా

### తెలగ కులాన్ని బిసిగా గుర్తించాలి

దశాబ్దాలుగా అన్నిరంగాల్లోవెనుకబడి కుంగిపోతున్న తెలగ కులాన్ని బిసిగా గుర్తించాలి. గోదావరి, కృష్ణ, గుంటూరు జిల్లాల్లో కాపుకులంతో తెలగ కులాన్ని జతచేయడం వల్లనే ఉత్తరాంధ్రలో ఉన్నతెలగ కులాన్నిబిసిగా గుర్తించడం లేదు. ఎందుకంటే కాపులు ఆర్థికంగా బలమైన వారు కాని తెలగ కులస్తులు కేవలం వ్యవసాయాన్ని నమ్మి ఆర్థికంగా ఎదగలేకపోయారు. రిజర్వేషన్లు లేకపోవడంవల్ల ఉద్యోగాలు సంపాదించలేకపోయారు. రాజకీయాల్లో రాణించలేకపోయారు. వారిజీవితాల్లో ప్రగతిసూర్యోదయాన్ని చూడలేక పోతుంది.

-గన్ని అశోక్‌కుమార్, విశాఖపట్నం

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఒయు పరిస్థితుల్లో మార్పు వచ్చేదెప్పుడు?

**యూనివర్సిటీ విసి అంటే విద్యార్థులు, అధ్యాపకులకు ఎప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాలి. వర్సిటీని అభివృద్ధిపథంలో ముందుండి నడిపించాలి. కానీ విసి చాంబర్ ముందు నిత్యం ఇరవైమంది సెక్యూరిటీగార్డ్సు, పదిమంది పోలీసులను కాపలా పెట్టుకొని పాలన సాగిస్తుండడం దురదృష్టకరం. తన పాలన మంచిగా ఉన్నప్పుడు ఎటువంటి తప్పుడు నిర్ణయాలు తీసుకోనప్పుడు అంతమంది పోలీసుల పహారాలో పాలన చేసే అవసరం ఏమొచ్చింది. ఇంతకముందు విసిలు ఎవరూ ఇలాచేయలేదు. విద్యార్థులు, అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత విసి భుజస్కంధాలపై ఉంది. కానీ సమస్యలు పరిష్కరించాల్సిన వారే కొత్త సమస్యలు సృష్టిస్తూ ఉంటే వర్సిటీ ఎలా అభివృద్ధి చెందుతుంది.**

డా.పెంటకృష్ణ

తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యకు తలమానికం ఉస్మానియా యూనివర్సిటీ. ఈ సమాజానికి ఎంతో మంది మేధావులు, రాజకీయ నాయకులు, శాస్త్రవేత్తలను అందించడంలో కీలకభూమిక పోషిస్తోంది. అటువంటి యూనివర్సిటీ నేడు ప్రభుత్వ నిర్లక్ష్యం, అధికారుల అనాలోచిత నిర్ణయాల వలన కునారిల్లుతుంది. పరిశోధనలకు కాలపరిమితి విధించి విద్యార్థుల అడ్మిషన్లు రద్దుచేయడం, తక్షుల పేరిట నిధులవృథా. ఈ విధంగా విద్యార్థి, అధ్యాపకుల వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ ఒకరకంగా వర్సిటీని నిర్వీర్యం చేశారు. అందువలన జాతీయస్థాయిలో ఒయు ర్యాంకు 64వ స్థానానికి పడిపోయింది. తిరిగి మళ్లీవర్సిటీ పునర్వైభవం అంటూ అబద్ధపు రాతలురాస్తూ వాటిని నిజం చేయాలని ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ ఇంతకుముందు విసిలు అలా కాకుండా మొదట అవర్లోనే క్లాస్ రూమ్‌లో విద్యార్థులకు పాఠం బోధించి ఆ తరువాత పాలనవ్యవహారాలలో నిమగ్నమయ్యేవారు. ఆ విధంగా తనతోటి ఆచార్యులకు కూడా మార్గదర్శకంగా నిలిచేవారు. కానీ ప్రస్తుత వర్సిటీలో అటువంటి పరిస్థితులు లేవు. తెలంగాణలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం కెజి నుండి పిజి వరకు ఉచిత విద్యను అందించాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. కానీ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ విద్యార్థుల ఫీజులను భారీగా పెంచారు. ప్రస్తుతం యూనివర్సిటీలో అమలులో ఉన్న ఫీజులను ఒకేసారి పదింతలుగా పెంచారు. ఈ ఫీజులు ప్రైవేట్ కాలేజీల యూనివర్సిటీలలో ఉన్న విధంగా ఉన్నాయి. దేశంలో ఎక్కడలేని విధంగా ప్రభుత్వ యూనివర్సిటీలో ఫీజులు పెంచడం అనేది పరోక్షంగా ప్రైవేట్ యూనివర్సిటీలను ప్రోత్సహించడమే అవుతుంది. అందువలన గ్రామీణ ప్రాంతాల నుండి ఒయుకు చదువుకోవడానికి వచ్చే పేద విద్యార్థులకు ఈ నిర్ణయం ఆశనిపాతమైంది. దీనితో విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. కావున వెంటనే యూనివర్సిటీ యాజమాన్యం ఫీజుల పెంపు విషయంలో మొండిగా పోకుండా పునరాలోచించి ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి. పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేయవద్దు అని అన్ని విద్యార్థి సంఘాలు ముక్తకంఠంతో కోరుతున్నాయి. మేము పరిశోధనలకు పెద్దపీట వేస్తున్నామని చెప్పుకోవడం కాదు. నాణ్యమైన పరిశోధనలు జరగాలంటే విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించాలనే దృఢ సంకల్పం ఉండాలి. అందుకు ఆచరణాత్మక పనివిధానంతోడవ్వాలి. అలా కానప్పుడు అది అబద్ధమే అవుతుంది. యూనివర్సిటీలో నాణ్యమైన పరిశోధనలు జరగాలి. అవి సమాజానికి ఉపయోగపడేవిధంగా ఉండాలి. కానీ ఒయులో పరిశోధన విద్యార్థులకు గత రెండు సంవత్సరాలుగా ఎటువంటి ఫెలోషిప్‌లు ఇవ్వకపోవడం వలన వారు తమ పరిశోధనలు సకాలంలో పూర్తి చేయలేకపోతున్నారు. కానీ పరిశోధన విద్యార్థులంతా ఖచ్చితంగా వారి కాలపరిమితిలోనే తమ పరిశోధనలు పూర్తి చేయాలి. లేదంటే అడ్మిషన్లు రద్దు చేస్తామని సర్క్యులర్ జారీ చేయడంతో చేసేదేమీ లేక కొందరు తమ పరిశోధనలు పూర్తి చేశారు. కానీ ఇంకావందల మంది తమ పరిశోధనను పూర్తి చేయలేకపోయారు. దానితో వారి అడ్మిషన్లు రద్దు అయ్యాయి. ఇటువంటి అనాలోచిత నిర్ణయాల వలన నాణ్యమైన పరిశోధనలు జరుగకపోగా అసలు పరిశోధనల ఉద్దేశ్యం నీరుగారే ప్రమాదం ఉంది. ఇటువంటి పనుల వలన యూనివర్సిటీకి గాని, సమాజానికి కానీ ఎటువంటి ప్రయోజనం ఉండదు. ఒయులో రీసెర్చ్ సెంటర్లను చూస్తే ఒకింత బాధ



కలుగుతుంది. ప్రాంతీయ పట్టణ పర్యావరణ అధ్యయన కేంద్రం అనేది ఒయులోని ఒక రీసెర్చ్ సెంటర్. తొమ్మిది రాష్ట్రాలకు చెందిన దీని ప్రాంతీయ కార్యాలయం ఒయులో ఉంది. ఇక్కడ పట్టణ పర్యావరణ సంబంధిత సమస్యల పరిష్కారాలకై మునిసిపల్ సిబ్బందికి శిక్షణ ఇవ్వడమే కాకుండా పరిశోధనలు కూడా చేపడతారు. ఈ సెంటర్‌కు నిధులు గ్రాంట్ల రూపంలో కేంద్రంలోని మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ నుండి వస్తాయి. ఈ సెంటర్లో గత ఐదేళ్లుగా విధులు నిర్వహిస్తున్న 12 మంది టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బందిని అకారణంగా తొలగించారు. ఎందుకు ఈ ఉద్యోగులను తొలగించారో ఇప్పటివరకు ఎటువంటి సమాధానం లేదు. అయినా ఈ ఉద్యోగుల వలన అటు రాష్ట్ర ప్రభుత్వంపై కానీ వర్సిటీపై కానీ ఒక రూపాయి కూడా ఆర్థిక భారం పడదు. ఇది ఇలాఉంటే ఈ మధ్యనే ఒయులో మూడు కొత్తగా రీసెర్చ్ సెంటర్లు నెలకొల్పారు. కానీ ఈసంస్థలకు నిధులు లేవు. కేవలం అలంకారప్రాయంగా మాత్రమే వాటికి బోర్డులు తగిలించారు. అక్కడ సిబ్బంది కూడా లేరు. ఇది ఒయులో రీసెర్చ్ సెంటర్ల వాస్తవ పరిస్థితి. ప్రభుత్వం నుండి యూనివర్సిటీకి రావాల్సిన బ్లాక్ గ్రాంట్ నిధులు వర్సిటీకి తేవడంలో విసిలది ప్రధాన పాత్ర ఉంటుంది. ఈ నిధులు తీసుకురావడంలో విసిలు అలసత్వం ప్రదర్శించారు. తెలంగాణ వ్యాప్తంగా వర్సిటీలు నేడు నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయి. ముఖ్యంగా ఉస్మానియా యూనివర్సిటీకి ప్రభుత్వంనుండి ప్రతినెల ఉద్యోగుల జీతభత్యాలు, పెన్షన్లకు మాత్రమే నిధులు విడుదల చేస్తుంది. కానీ వర్సిటీ అభివృద్ధికి అంతర్గత నిధులతోనే కాలం వెళ్లదీస్తున్నాయి. ప్రభుత్వం వర్సిటీలకు ఇవ్వాల్సిన బ్లాక్ గ్రాంట్‌నిధులు ఇచ్చి యూనివర్సిటీలని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంది. వాటిని ప్రభుత్వంతో మాట్లాడి తెచ్చుకునే పని విసిలపై ఉంది. అప్పుడుమాత్రమే యూనివర్సిటీలు ఆర్థికంగా మనుగడ సాధించగలుగుతాయి. వర్సిటీల టీచింగ్ పోస్టుల భర్తీని ఉమ్మడి నియామక రిక్రూట్మెంట్ బోర్డు ద్వారా భర్తీ చేయాలనే ప్రభుత్వ ప్రతిపాదనలను మొదట ఆమోదించింది ఒయు వైస్ ఛాన్సలర్. ఈ నిర్ణయం యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని దెబ్బ తీసేవిధంగా ఉంది. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నిబంధనలకు వ్యతిరేకం. చివరకు వర్సిటీల ఉమ్మడి నియామక రిక్రూట్‌మెంట్ బోర్డు బిల్లును గవర్నర్ రాష్ట్రపతి పరిశీలనకు పంపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ బిల్లును విరమించుకొని వర్సిటీలలో పాతపద్ధతిలోనే అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీచేయాలి. దానికి ప్రభుత్వంపై వైస్ ఛాన్సలర్‌లు ఒత్తిడి తీసుకురావలసిన అవసరం ఎంతైనా ఉంది. వర్సిటీల స్వయంప్రతిపత్తిని దెబ్బతీసే విధంగా ఉన్న ప్రభుత్వనిర్ణయాలు ఏమైనావాటికి ఆమోదం తెలిపేటప్పుడు వైస్‌ఛాన్సలర్‌లు ఒకటికి రెండుసార్లు ఆలోచించవలసిన అవసరం ఎంతో ఉంది. వర్సిటీలలో నియామకాలు ఆలస్యం కావడానికి ప్రభుత్వ నిర్లక్ష్యం తోపాటు విసిల వైఖరి కూడా ప్రధాన కారణం. యూనివర్సిటీ విసి అంటే విద్యార్థులు, అధ్యాపకులకు ఎప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాలి. వర్సిటీని అభివృద్ధిపథంలో ముందుండి నడిపించాలి. కానీ విసి చాంబర్ ముందు నిత్యం ఇరవైమంది సెక్యూరిటీగార్డ్సు, పదిమంది పోలీసులను కాపలా పెట్టుకొని పాలన సాగిస్తుండడం దురదృష్టకరం. తన పాలన మంచిగా ఉన్నప్పుడు ఎటువంటి తప్పుడునిర్ణయాలు తీసుకోనప్పుడు అంతమంది పోలీసుల పహారాలో పాలన చేసే అవసరం ఏమొచ్చింది. ఇంతకముందు విసిలు ఎవరూ ఇలాచేయలేదు. విద్యార్థులు, అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత విసిభుజస్కంధాలపై ఉంది. కానీ సమస్యలు పరిష్కరించాల్సిన వారే కొత్త సమస్యలు సృష్టిస్తూ ఉంటే వర్సిటీ ఎలా అభివృద్ధి చెందుతుంది. ●

# సముద్ర కాలుష్యాన్ని నివారించాలి

ఎస్.ఆర్.కిష్టయ్య

మానవజీవితం నీటితో ముడిపడి ఉన్నది. ప్రపంచ మొత్తం మహాసముద్రాల బలం మీదనే ఉందని మనకు ఇప్పటికే తెలుసు. భూమిలో 70 శాతం మహా సముద్రాలున్నాయి. మహాసముద్రాలు మన జీవితాన్ని మాత్రమే కాకుండా మొత్తం భూమి, పర్యావరణాన్ని కూడా ప్రభావితం చేస్తాయి. భూమిపై లభించే మొత్తం నీటిలో 97శాతం మహాసముద్రాలలో ఉంది. మనం ఊపిరి పీల్చుకోవాల్సిన ఆక్సిజన్‌లో 70 శాతం మహాసముద్రాల ద్వారా ఉత్పత్తి అవుతుంది. జీవుల శరీరంలో 70-80శాతం నీరే ఉంటుంది. సముద్ర సంపదను తన ఆర్థిక ప్రగతికి పునాదిగా మార్చుకున్నాడు మనిషి. నేడు ఒక అంచనా ప్రకారం ప్రపంచ జనాభాలో 25 శాతం సముద్ర తీర ప్రాంతాలలోనే నివసిస్తున్నారు. నీరులేనిది జీవుల మనుగడ ఉండదు. ఏ ప్రాణీ బతకదు. సాగర జీవసంపద విశేషమైనది. సాగరంలో దొరికే జీవ సంపదలో ప్రధాన స్థానం చేపలదే. తరువాత తాబేళ్లు, తిమింగళాలు, సీల్సు, మున్నగునవి. సముద్ర తీరాన్ని ఆధారంగా చేసుకొని లభించే పక్షిజాతి అనేకం. ఇవికాక కోరల్స్, ముత్యాలనిచ్చే ఆల్చిప్పలు మున్నగునవి. సముద్రంలో పనికిరాని పదార్థం లేదు. సముద్రాలలో గ్యాస్ లభిస్తుంది. ప్రపంచ సముద్ర దినోత్సవం ప్రతి యేటా జూన్ 8న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించబడుతుంది. సముద్ర రక్షణగురించి ప్రజల్లో అవగాహన పెంచడం కోసం ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. 1992లో బ్రెజిల్‌లోని రియోడి జనీరోలో ధరిత్రి సదస్సు జరిగింది. ఆ సందర్భంగా సముద్రాల మీద అవగాహన పెంచాలని నిర్ణయించారు. నాటి వరకు తుఫాన్‌లను మాత్రమే చూసిన తీర ప్రజలకు 2005లో వచ్చిన సునామీ అది సృష్టించిన బీభత్సం తర్వాత ఇక సాగర దినోత్సవం ద్వారా సముద్రాల మీద ప్రజల ఆలోచనలను మార్చాల్సిన అవసరం ఉందని తీర్మానించుకున్నారు. 2008లో ఐక్యరాజ్యసమితి చేసిన తీర్మానం ద్వారా 2009 నుండి ప్రపంచ సాగర దినోత్సవ నిర్వహణ ప్రారంభమైనది. నాటి నుండి ప్రతియేటా జూన్8న సముద్ర దినోత్సవంగా జరుపుకుంటున్నారు. ప్రపంచ సముద్ర దినోత్సవం మహాసముద్రాలు సంబంధిత విషయాలు, ఆహార భద్రత, జీవవైవిధ్యం, పర్యావరణ సమతుల్యత, సముద్ర వనరులు వినియోగం, వాతావరణ మార్పు మొదలైన వాటి ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడానికి ప్రజలకు అవగాహన కల్పిస్తుంది.



ఇంటర్నేషనల్ హైడ్రోగ్రాఫిక్ ఆర్గనైజేషన్ వారు జలభాగాన్ని మొత్తం ఐదు మహాసముద్రాలుగా విభజించారు. ఐదు మహాసముద్రాలతో కలిపి మొత్తం 100 నుండి 110 సముద్రాలను గుర్తించవచ్చును. వీటిలో అట్లాంటిక్‌లో అత్యధికంగా 40, పసిఫిక్‌లో 33, ఆర్కిటిక్‌లో 17, అంటార్కిటిక్‌లో 11, హిందూమహాసముద్రంలో 9 ఉన్నాయి. భూగోళం మీద మూడింట రెండు వంతుల మేర సముద్రం ఆవరించి ఉంది. విస్తారమైన ఉప్పు నీటి భాగాన్నే సముద్రం అంటారు. మానవులు వినియోగించే అధిక శాతం ప్రోటీన్లు సముద్ర జీవులైన చేపలు, రొయ్యలు, మొదలగు మత్స్యసంపద ద్వారా వస్తున్నదే. వాతావరణంలో మార్పులను మానవ నివాసానికి అనుకూలంగా మారుస్తున్నది సముద్రాలే. మానవులకు నీటివనరులను అందించే వర్షాలు కురిసేది సముద్ర జలాలు నీరు ఆవిరవడం వల్లనే. గాలి విస్తున్నది. ఉష్ణోగ్రతను నియంత్రిస్తున్నది సముద్రాలే. మనిషి సహజ వాయువు, ముడి చమురు నిక్షేపాలను సముద్ర గర్భం నుండే పొందుతున్నారు. సముద్ర జీవులను ఆహార, ఔషధ తయారీలో వినియోగించడం జరుగుతుంది. ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ వాణిజ్యంలో 80 శాతం ప్రజలకు, సమాజానికి అంతర్జాతీయ షిప్పింగ్ ఉపయోగపడుతుంది. నీటి ఉపరితలంపై పదివేల నౌకలు ప్రయాణిస్తాయి. సైనిక జలాంతర్గాములు నీటికింద ఉన్నాయి. ప్రతిరోజూ వేలాది టన్నుల చేపలను లోతుల నుండి తీసి, సముద్రపు అడుగుభాగం నుండి చమురు బయటకు పంపుతారు. నీటి ఉపరితలంపై ఏదైనా పరికరాల పనిఎగ్జాస్ట్ వాయువుల ఉద్గారంతోపాటు, తరచూ వివిధ సాంకేతిక ద్రవాల లీకేజీతో కూడిఉంటుంది. సముద్రాలకు జరిగే ప్రధాన నష్టంకాలుష్యం. ఏదైనా సముద్రానికి కాలుష్యానికి, ప్రత్యేకమైన స్థిరమైనమూలం ప్రవహించే నదులు. అనేక నగరాల నుండి వెళుతున్న నీరు కాలువలు, నదుల ద్వారా అదనపు కాలుష్యంతో సముద్రాలలో కలుస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల క్యూబిక్ మీటర్ల రసాయనాలు, ఇతర ద్రవ వ్యర్థాలు సముద్రాలలో చేరుతున్నాయి. ప్రస్తుతానికి మానవ అవసరాలకు, అనియంత్రిత చమురు తీయడం సమస్యగా మారింది. ఇది సముద్ర జీవులకు కోలుకోలేని నష్టాన్ని కలిగిస్తుంది. సముద్రజలం వల్ల లబ్ధిపొందుతున్న మానవుడు తాను కలిగిస్తున్న నష్టం గురించి గాని, సముద్ర జలాలలో వస్తున్న మార్పును అంతగా పట్టించుకోవడం లేదు. తన చర్యల వల్ల కాలుష్యం అధికమై భూతాపం పెరిగి ధృవాలలోని మంచు కరిగిపోతుందని సముద్ర మట్టం పెరుగుతుందని గమనించి మానవుడు మేల్కొనక తప్పదు. నేటి వరకు పర్యావరణమంటే అడవులు, నదుల వరకే అనుకుని వాటికి సంబంధించిన అవగాహన మాత్రమే కల్పిస్తున్న అంతర్జాతీయ సంస్థలు సముద్ర జలాల గురించి ప్రజలకు తెలియచెప్పాల్సిన అవసరాన్ని గుర్తించాలి. ●

# చెరువుల అనుసంధానమే లక్ష్యం!



డా.సంగని మల్లేశ్వర్

తెలంగాణలో వ్యవసాయం పూర్తిగా చెరువులపైనే ఆధారపడి ఉండేది. నిజాం పాలన వరకు తెలంగాణ ప్రాంతంలో ట్యాంకులలో 244 టిఎంసిల సామర్థ్యం ఉండేవి. 1956లో 70వేల ట్యాంకుల కింద సాగునీరు (ఆయకట్టు) దాదాపు 25 లక్షల ఎకరాలు ఉండేది. 2014 నాటికి 46,531 ట్యాంకులు మిగిలిఉన్నాయి. వాటిలో దాదాపు సగం ఎండిపోయా యి. రైతులు సాగునీటి బావులపై ఆధారపడటం ప్రారంభించారు. నీటి మట్టం తగ్గడంతో బావులు ఎండిపోవడంతో రైతులు బోర్‌వెల్‌లు తవ్వడం ప్రారంభించారు. అవి కూడా భూమి, భూగర్భజలాలు లేకపోవడంతో ఎండిపోయాయి. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన మిషన్ కాకతీయ కార్యక్రమం వల్ల రాష్ట్రంలోని చెరువులు, కాలువలు నీటితో కళకళలాడాలన్న ఉద్దేశంతో కెసిఆర్ ప్రభుత్వం మిషన్ కాకతీయ (మన ఊరు, మన చెరువు)ను ప్రారంభించింది. వేల ఏళ్లపాటు తెలంగాణను సస్యశ్యామలం చేసి, కొన్ని దశాబ్దాలుగా పూడుకుపోయిన దాదాపు 46 వేలకుపైగా చెరువులను మళ్లీ పునరుద్ధరించడమే మిషన్ కాకతీయ ప్రధాన లక్ష్యంగా చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 46,531 చెరువులు, సరస్సులలో 265 టిఎంసి నీటిని నిల్వ చేయడం కోసం ఇది రూపొందింది. చెరువులను నింపడంలో సిఎం మానసపుత్రిక కాళేశ్వరం ప్రాజెక్టు కీలక భూమిక పోషిస్తున్నది. మూడేళ్ల క్రితం అందుబాటులోకి వచ్చిన కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ రూపురేఖలను మారుస్తున్నది. 2014 జూన్‌లో తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన తొలి కార్యక్రమం ఇది. నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడానికి పూడిక తొలగించడానికి ట్యాంకులు, సరసులను తవ్వారు. ఆయకట్టు ప్రాంతంలో గృహ వ్యవసాయాదాయం కూడా 78.50 పెరిగింది. నీటి వనరుల సంరక్షణ, చెరువుల పరిరక్షణ అంశంలో ఇప్పుడు యావత్తు దేశానికే ఈ పథకం దిక్సూచిగా నిలుస్తున్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత కాకతీయ, రెడ్డిరాజులకు దండం పెట్టి మేం కచ్చితంగా మా చెరువులు కళకళలాడేటట్టు చేసుకుంటామని ఉద్యమ సందర్భంలో చెప్పినట్టుగానే మరో చరిత్రాత్మక సంకల్పాన్ని తెలంగాణ భుజానికెత్తుకున్నది. అగజూడు వాళ్లు కాకతీయ మిషన్ ఎట్ల చేసుకున్నారో, అగజూడు రోడ్లెట్ల చేస్కుంటున్నారో అని చెప్పి అద్భుతంగా దేశం ముందు మనం



నిలిచి, గెలిచి చూపెట్టాలే సమైక్య పాలకుల దశాబ్దాల వివక్షను సమాధి చేస్తూ కొత్తరాష్ట్రంగా అవతరించిన తెలంగాణ తన ఆయువుపట్టయిన చెరువులను పునరుద్ధరించుకునేందుకు ఇప్పుడు మరో ఉద్యమానికి సిద్ధమైంది. వేల ఏళ్లపాటు తెలంగాణను సస్యశ్యామలం చేసి, దశాబ్దాలుగా నిర్లక్ష్యం పూడుకుపోయిన దాదాపు 46వేలకుపైగా చెరువులను మళ్లీ జలకళలాడించేందుకు కంకణం కట్టుకున్నది. మునుపైతే ఎండకాలమొస్తే చాలు ఎడ్లబండ్లతోనైనా సరే చెర్లమట్టంతా పొలాల్లకు కొట్టేది. భూమిలో మంచి సారం పెరిగేది. చెర్లన్నీ పూడిక తీయించుకున్నాం. దాని ఫలితంగా చెర్లన్నీ తాంబాళంలాగా మారిపోయినాయి. పూడికతో నిండిపోయిన పాత చెరువు ఇప్పుడు కొత్త కాంతులీనేందుకు తయారైంది. రాష్ట్రంలో పాత చెరువుల రూపురేఖలు మార్చేందుకు ఉద్దేశించిన ప్రతిష్టాత్మక మిషన్ కాకతీయ కార్యక్రమానికి అంకురార్పణ చేసిన ముఖ్యమంత్రి దీనిని పవిత్ర యజ్ఞంలా భావించాలని సిఎం కెసిఆర్ గడ్డపార చేతబట్టి చెరువులోని పూడిక మట్టి తట్టఎత్తి ఉత్సాహాన్ని నింపినారు. ఎరువులకు తోడుగా చెరువులు నుంచి తవ్విన పూడికలో మట్టి పోషకాలు అధికంగా ఉన్న మట్టిని రైతులు తమ పొలాలకు తరలించుకున్నారు. తాంబాళాలుగా ఉన్న చెరువులు గంగాళాలుగా మారి చెట్ల జాగల నీళ్ల తళకులు కనబడి అన్నదాతలకు సంతోషమైంది. నాడు తెలంగాణలో ఎక్కడచూసినా చుక్కనీరులేక పడావు పడ్డ భూములు, చేతినిండా పనిలేక వలసపోయిన ఊళ్లు. నేడు స్వరాష్ట్రంలో కాకతీయుల స్ఫూర్తితో సిఎం కెసిఆర్ శ్రీకారం చుట్టిన మిషన్ కాకతీయ పథకంతో ఊరొక ఊట చెలిమెఅయింది. ప్రతి పల్లె కనుచూపు మేర పరుచుకొన్న పచ్చదనంతో కొత్త అందాలను సంతరించుకొన్నది. వలసెల్లిన ఎత్తిపోతల దృశ్యాలు ఎగిసిపడుతూ మిషన్ కాకతీయ ప్రాజెక్టుల నుంచి చెరువుల తూముల నుంచి ఎర్రసెలకలమీదికొచ్చి నిక్షిప్తమైంది. ఇప్పటివరకు నాలుగు దశల్లో రూ. 9,155 కోట్లతో 27,627 చెరువులను పున రుద్ధరించారు. ప్రస్తుతం 5వ దశలో భాగంగా మిగిలిన చెరువుల పునరుద్ధరణకు చర్యలు చేపట్టారు. మిషన్‌కాకతీయ పథకం ఇప్పుడు తొమ్మిదిఏళ్ల కాలంలోనే అద్భుత ఫలితాలను అందిస్తున్నది. ఆయా చెరువుల్లో నీటి నిల్వసామర్థ్యం గణనీయంగా పెరగడంతో గ్రామాల్లో భూగర్భ జలాల మట్టం పైపైకి వచ్చింది. గొడ్డు గొదకి నీళ్ల కొరత లేకుండా పోయింది. నీటివనరుల వృద్ధితో తెలంగాణ క్రమంగా పూర్వవైభవాన్ని సంతరించుకొన్నది. పల్లెలు పచ్చదనంతో కళకళలాడుతుండగా రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలుసైతం క్రమంగా తగ్గిపోతున్నాయి. యేఏటికేడు రాష్ట్రంలో సాధారణ వర్షపాతం కూడా పెరుగుతున్నది. ఒక్కమాటలో చెప్పాలంటే మిషన్‌కాకతీయ పథకం పల్లెకు జీవం పోయడంతోపాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ఊతమిస్తున్నది. ప్రాజెక్టులతో చెరువుల అనుసంధానం మొత్తంగా పూర్తయితే గతంలోని పూర్తిస్థాయి ఆయకట్టుకు రెండు పంటలకు భరోసాకు ఢోకాలేదు. ఈ పథకం ఫలితాలపై యావత్ దేశమే ప్రశంసలు కురిపిస్తున్నది. నీటిరంగ నిపుణులు, శాస్త్రవేత్తలు, పర్యావరణవేత్తలు వేనోళ్ల కొనియాడుతున్నారు. ●



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

గురువారం జూన్ 8 2023




# రైల్వే రిజర్వేషన్ కౌంటర్‌ను కొనసాగించాలి




**రాజమహేంద్రవరం బ్యూరో జూన్ 7 (ప్రభాతవార్త) :** అమలాపురం పరిసర ప్రాంతాల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడే అమలాపురంలోని రైల్వే రిజర్వేషన్ కౌంటర్‌ను కొనసాగించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కామన ప్రభాకరరావు అన్నారు. బుధవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 22 సంవత్సరాలుగా కౌంటర్ ప్రజలకు సేవలు అందిస్తూ ఉండడంతో పాటు రైల్వే శాఖకు ఆదాయం కూడా తెచ్చిపెడుతుందన్నారు. అయితే అమలాపురం మున్సిపాలిటీకి రూ. 30 వేల రూపాయల అద్దె చెల్లించాలనడంతో తదితర కారణాల నేపథ్యంలో కౌంటర్ తీసివేయాలనుకోవడం సరికాదన్నారు. ఇదిలా ఉండగా యానంలో ఏర్పాటు చేసిన రైల్వే రిజర్వేషన్ కౌంటర్‌కు అక్కడి ప్రభుత్వం ఉచితంగా షెల్టర్ ఏర్పాటు చేసిందని అదే విధంగా అమలాపురం మున్సిపాలిటీ కూడా రైల్వే ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే కౌంటర్ కు షెల్టర్ ఏర్పాటు చేయాలన్నారు. మంగళవారం విజయవాడలోని రైల్వే అధికారులను కామన కలిసి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కొడవళ్ల సుబ్బారావు, జువ్వల ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మలికిపురంలో సీఎం జగన్

## ఎమ్మెల్యే రాపాక కుమారుని వివాహానికి హాజరు



**మలికిపురం, జూన్ 7, (ప్రభాతవార్త) :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మలికిపురం మండలంలోని కత్తిమండ గ్రామానికి విచ్చేశారు. సాయంత్రం 3:44 నిమిషాలకు మలికిపురంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద దిగిన ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్, ఎస్పీ పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం హెలిప్యాడ్ వద్ద నుండి కత్తిమండ గ్రామంలోని ఎమ్మెల్యే రాపాక కుమారుని వివాహ కార్యక్రమానికి రోడ్డు మార్గం గుండా 4.20 కు చేరుకు న్నారు. కత్తిమండలోని వివాహ వేదిక వద్ద రాపాక వరప్రసాదరావు, సిఎం జగన్‌ను సాదరంగా ఆహ్వానించారు. నూతన వధూవరులు వెంకట్, శ్రీ తన్మయిలను జగన్ ఆశీర్వదించారు. అదే వేదిక నుండి ప్రజలకు జగన్ అభివాదం చేశారు. సమస్యలపై వినతి పత్రాలు చూపిన వారి వద్ద నుండి సెక్యూరిటీని పంపి, వాటిని సేకరించాలని ఆదేశించారు. సీఎం వెంట మంత్రులు జోగి రమేష్ ,పినిపే విశ్వరూప్,వైకాపా పార్లమెంటరీ అధ్యక్షుడు ఎంపి మిథున్ రెడ్డి,చీఫ్ విప్ ప్రసాద్ రాజు,ఎమ్మెల్యేలు పొన్నాడ సతీష్, కొండేటి చిట్టిబాబు,జక్కంపూడి రాజా,ఎమ్మెల్సీలు తోట త్రిమూర్తులు, బొమ్మిడి ఇజ్రాయిల్,కౌరు శ్రీనివాస్,రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ తదితరులు ఉన్నారు. అనంతరం తిరిగి రోడ్డు మార్గంలో హెలిప్యాడ్ వద్దకు చేరుకున్న సీఎం జగన్ ను జిల్లాలోని ముఖ్య నాయకులు,పలువురు ప్రజా ప్రతినిధులు కలుసుకొని పార్టీ పరిస్థితి వివరించారు. తదుపరి ముఖ్యమంత్రి మలికిపురం నుండి సాయంత్రం 5:40 కు బయలుదేరి వెళ్లారు. సీఎం పర్యటన సాఫీగా సాగేందుకు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎస్పీ శ్రీధర్, ఉన్నతాధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు.



# నైపుణ్యం సాధించడం ద్వారా ఉద్యోగాలు సాధించగలరు : జేసీ తేజ్ భరత్

**రాజమహేంద్రవరం బ్యూరో జూన్ 7, (ప్రభాతవార్త) :** యువత వారిలోని నైపుణ్యం పెంచుకోవడం ద్వారా మరిన్ని మెరుగైన ఉద్యోగ అవకాశాలు పొందగలు గుతారని, ఆ దిశలో లక్ష్యాలను సాధించడానికి, ఆసక్తి ఉన్న రంగంలో నైపుణ్యాభివృద్ధికి చొరవ చూపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ పిలుపు నిచ్చారు. బుధవారం ఉదయం కొవ్వూరు నియోజకవర్గం, తాళ్ళపూడి మండలంలోని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో కరిబండి సుబ్బారావు స్మారక డిగ్రీ కళాశాలలో వికాస వారి ఆధ్వర్యంలో మెగా ఉద్యోగ మేళకు జేసీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జేసీ ఎన్.తేజ్ భరత్ మాట్లాడుతూ, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పన దిశగా ఇకపై జిల్లా లో రెండు జాబ్ మేళాలు నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అందులో భాగంగా ప్రతి 15 రోజులకు ఒకసారి ఏదైనా ఒక మండల పరిధిలో జాబ్ మేళా నిర్వహించాల్సి ఉంటుందన్నారు. తద్వారా ఎక్కువ మందికి అవకాశం కల్పించడం సాధ్యం అవుతుందన్నారు. జాబ్ మేళా నిర్వాహకులను, కళాశాల యాజమాన్యాన్ని, వికాస వారిని జేసీ అభినందించారు. ఇటువంటి జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకుని, స్థిరమైన ఉద్యోగం పొందాలని, ఇందుకు సరైన సమాధానాలు ఇవ్వటం ద్వారా మాత్రమే సాధ్యం అన్నారు. తద్వారా మీమీ కుటుంబాలకు ఆసరాగా నిలవడం ఐ ఐ టి వంటి సంస్థలలో చదువుకున్న వారిలో 85 శాతం మంది నేరుగా క్యాంపస్ ఇంటర్వ్యూ ఎంపిక అవ్వడం జరుగుతుందని అన్నారు. యువత (మిగతా 6వ పేజీలో)



# పాటి ధర్మారావును సన్మానించిన గొల్లపల్లి

**సఖినేటిపల్లి,జూన్ 7, (ప్రభాతవార్త) :** శృంగవరప్పాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాటి ధర్మారావును, మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు దుశ్శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా గొల్లపల్లి మాట్లాడుతూ ధర్మారావు 1982 నుండి తెలుగుదేశం పార్టీలో మంచి క్రమశిక్షణ గల నాయకుడని, అటువంటి నాయకుల వల్లే టిడిపి ముందుకు సాగుతోందని అన్నారు. ధర్మారావుని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆదర్శంగా తీసుకుని పని చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు చిటికెల రామ్మోహనరావు, సఖినేటిపల్లి మండల పార్టీ అధ్యక్షులు ముప్పర్తి నాని, ప్రధాన కార్యదర్శి తాడి సత్యనారాయణ, గోవింద్, అబ్బులు, ఆనంద్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సీఎం జగన్‌కి వంటెద్దు వినతిపత్రం



**అమలాపురం టౌన్, జూన్ 7 (ప్రభాతవార్త) :** అమలాపురం వైఎస్సార్ సిపి నాయకులు వంటెద్దు వెంకన్నాయుడు బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి మలికిపురం విచ్చేసిన సందర్భంలో హెలిపాడ్ దగ్గర ఆయనకి స్వాగతం పలికి, ఇటీవల 1998 డీఎస్సీలో ఉపాధ్యాయులుగా ఎంపికయినా వారు చాలామంది అతి స్వల్ప కాలంలోనే రిటైర్మెంట్ అవుతున్నారని, కావున వారికి 62 సంవత్సరాలు వయసు వర్తించేలా విన్నవించడం జరిగింది. మరియు సీఎం కప్‌లో జరిగే క్రీడలలో బాడీ బిల్డింగ్ క్రీడ కూడా చేర్చాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

# ఘనంగా పలివెల సుధాకర్ జన్మదిన వేడుకలు

**మండపేట, జూన్ 7 (ప్రభాతవార్త) :** మండపేట మండలం ఏడిద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మండపేట ఏఎంసీ డైరెక్టర్ పలివెల సుధాకర్ జన్మదిన వేడుక ఘనంగా జరిగింది. మండపేట టౌన్ ప్రాంతంలో ఉన్న బాటసారులకు నిరుపేదలకు సుధాకర్ అభిమానులతో కలిసి అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ మాట్లాడుతూ నా పుట్టినరోజు సందర్భంగా ఇటువంటి సేవా కార్యక్రమం చేయడం నాకు చాలా ఆనందాని ఇచ్చిందని ఇటువంటి సేవా కార్యక్రమం చేయడం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్రి పాపారాయుడు ఆయనే నాకు స్ఫూర్తి అని అలాగే మండపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు వారితో పని చేయడం ప్రతి ఏటా నా పుట్టినరోజు ఇలా అన్నదానం చేయడం నాకు చాలా ఆనందం ఇచ్చిందని సుధాకర్ అన్నారు ఈ కార్యక్రమంలో ఏడిద 3 సచివాలయం కన్వీనర్ పైడిమల్ల రాజు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పువ్వల సుధాకర్. వేమగిరి సతీష్. పి సుబ్బు అభిమానులు ఎస్.జయ శేకర్, చంద్రమల్ల అశోక్, చిన్న రాజు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ధైర్యం, శక్తి, గౌరవం కల్పించిన ముఖ్యమంత్రి జగన్

## - ఎంపి వంగా గీత

**కాకినాడ, జూన్ 7, (ప్రభాతవార్త):** రాష్ట్ర ముఖ్యమంత్రి నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ల పథకం కింద మహిళలకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు అందించి వారికి ధైర్యం, శక్తి, గౌరవం కల్పించారని ఎంపీ వంగా గీత అన్నారు. బుధవారం నగరంలో జగన్నాథపురం ప్రాంతానికి చెందిన దాదాపు 5,380 మందికి చొల్లంగి గ్రామ పరిధిలోని లేఅవుట్‌లో ఇళ్ల స్థలాల అప్పగింత కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీ వంగా గీతా విశ్వనాథ్, జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా, సిటీశాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి దంపతులు, రాష్ట్ర రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు ద్వారంపూడి వీరభద్రారెడ్డి, కుడా ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, నగరపాలక సంస్థ కమిషనర్ డా. మహేష్ కుమార్ రావిరాల, మాజీ మేయర్ సుంకర శివప్రసన్న, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ వంగా గీత మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి పేదవానికి సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో 33 లక్షలకు పైగా ఇళ్ల స్థలాల పట్టాలను గౌరవ ముఖ్యమంత్రి అందించారని.. మహిళలను లక్షాధికారులను చేశారని పేర్కొన్నారు. శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి ఎన్నికలకు ముందు పది వేల మందికి సొంతింటి కలను నిజం చేస్తామని హామీ ఇచ్చారని.. అయితే ఇప్పుడు అంతకుమించి దాదాపు 33 వేల మందికి ఇళ్ల కల సాకారం చేస్తున్నట్లు తెలిపారు.

**మౌలిక వసతులను అభివృద్ధి చేస్తాం : కలెక్టర్ కృతికా శుక్లా**

జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా మాట్లాడుతూ ఎంత ఖర్చయినా భర్యాలేదు.. పేదలకు తప్పనిసరిగా ఇళ్ల స్థలాలు ఇవ్వాలనే ముఖ్యమంత్రి సంకల్పం మేరకు ఎకరా రూ. 70 లక్షలకు ప్రైవేటు భూమి కొనుగోలు చేసి 116 ఎకరాల్లో మంచి లేఅవుట్‌ను సిద్ధం చేసినట్లు తెలిపారు. రెండు నెలల పాటు అధికారులు శ్రమించి స్టోన్ ప్లాంటేషన్ చేసినట్లు వెల్లడించారు. శాసనసభ్యులు ద్వారంపూడి కృషితో నేడు లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలను చూపించడం జరిగింది.. మహిళ ముఖాలపై చిరునవ్వు (మిగతా 6వ పేజీలో)

# నిబంధనలకు నీళ్ళు..!



**అయినవిల్లి, జూన్ 7 (ప్రభాత వార్త) :** పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మెడికల్, డయాగ్నోస్టిక్ సెంటర్లు (ల్యాబ్‌లు) విచ్చలవిడిగా పుట్టుకొస్తున్నాయి. కనీస నిబంధనలు కూడా పాటించడం లేదు. ప్రస్తుతం నిర్వాహకులు గ్రామీణ ప్రాంతాలను కూడా వదలడం లేదు. పూర్తి స్థాయి అనుమతి పత్రాలు, అర్హత ప్రమాణాలు పాటించకుండానే చాలా మంది ల్యాబ్‌లను నిర్వహిస్తూ రోగులను పీల్చిపిప్పి చేస్తున్నా రనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మెడికల్ ల్యాబ్‌లపై నిరంతర పర్యవేక్షణ, తనిఖీలు చేయాల్సిన జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తుండడం పలు అనుమానాలకు తావిస్తోంది. మెడికల్ ల్యాబ్‌లు, స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేసేందుకు ఏర్పాటైన ప్రత్యేక కమిటీలు సైతం మొక్కుబడిగానే పని చేస్తున్నాయనే విమర్శలు ఉన్నాయి. మెడికల్ ల్యాబ్‌ల పరిస్థితి ఆడిందే ఆట.. పాడిందే పాట అన్నట్లుగా ఉంది. వివిధ పరీక్షలకు ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్నారని రోగులు వాపోతున్నారు. ఒక్క అయినవిల్లి మండలంలోనే సుమారు 3 పైగా ల్యాబ్ సెంటర్లు ఉన్నట్లు సమాచారం.

**ఇష్టారాజ్యంగా మెడికల్ ల్యాబ్‌ల ఏర్పాటు :**

మెడికల్ ల్యాబ్‌ల్లో రక్త, ఇతర పరీక్షలకు ప్రభుత్వం నిర్దేశించిన ధరలను అమలు చేయకుండా కొన్ని ల్యాబ్‌ల యజమానులు పేదలను దోచేస్తున్నారనే వాదన వినిపిస్తోంది. రూ.350లకు చేయాల్సిన లిపిడ్ ప్రొఫైల్‌కు కొన్ని ల్యాబ్‌ల్లో రూ.500 వరకూ తీసుకుంటున్నారని, హెచ్ఐవి కిట్ రూ.75, రూ.300 వరకూ వసూలు చేస్తున్నారని పలువురు రోగులు, వారి బంధువులు వాపోతున్నారు. ఆస్పత్రుల్లోని ల్యాబ్‌ల్లో ఈ దోపిడీ మరీ దారుణంగా ఉంటోందని బాధితులు పేర్కొంటున్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వల్లే మెడికల్ ల్యాబ్‌ల్లో వివిధ పరీక్షల పేరుతో జరుగుతున్న దందాకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. మెడికల్ ల్యాబ్‌ల్లో పరీక్షల పేరుతో సాగుతున్న (మిగతా 8వ పేజీలో)

# కష్టానికి తగ్గ ప్రతిఫలం ఎప్పుడూ ఉంటుంది

## మంత్రి పినిపే విశ్వరూప్ తనయుడు డాక్టర్ పినిపే శ్రీకాంత్‌కు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి భరోసా

**అమలాపురం రూరల్, జూన్ 7, (ప్రభాతవార్త):** కష్టానికి తగ్గ ప్రతిఫలం ఎప్పుడూ ఉంటుంది. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంల్లో చురుగ్గా పాల్గొంటున్నట్లు తన దృష్టికి వచ్చింది. అదే పంథాలో మరింత కష్టపడు. ముమ్ముందు ఆ కష్టానికి తగ్గ ప్రతిఫలం కనిపిస్తుంది అంటూ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ తనయుడు డాక్టర్ పినిపే శ్రీకాంత్‌కు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి భరోసా ఇచ్చారు. రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాద్ కుమారుడు వివాహ కార్యక్రమానికి బుధవారం హాజరైన సీఎం జగన్‌ను స్థానిక హెలిపేడ్ వద్ద డాక్టర్ శ్రీకాంత్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. దాంతో సీఎం జగన్ స్పందిస్తూ ఎలా ఉన్నావ్ శ్రీకాంత్ అంటూ చిరునవ్వుతో భుజం తట్టారు. అమలాపురం నియోజకవర్గం లో చేస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాల గురించి సీఎం జగన్‌కు శ్రీకాంత్ వివరించారు. మండుటెండలను సైతం లెక్క చేయకుండా గడపగడపకు వెళుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని, అదే వేగంతో మరింత కష్టపడు, ముమ్ముందు ఆ కష్టాన్ని గుర్తిస్తానంటూ శ్రీకాంత్‌కు సీఎం హామీ ఇచ్చారు.



# కొనసాగుతున్న వేసవి శిక్షణ శిబిరాలు



**చాగల్లు, జూన్ 07, (ప్రభాతవార్త) :** తూర్పుగోదావరి జిల్లా చాగల్లు మండలం,,శాఖా గ్రంధాలయం చంద్రవరం నందు ఈరోజు సమ్మర్ క్యాంపులో విద్యార్థిని విద్యార్థులచే స్టోరీ టెల్లింగ్ స్టోరీ రీడింగ్ చేయించడం జరిగిందనీ అనంతరం మాతృమూర్తిగా, మానవతావాదిగా, విద్యాదాతగా, ఎందరికో ఉపాధి చూపిన మార్గదర్శకురాలిగా విశ్వమంతా ఆరాధించబడుతున్న పూజనీయురాలు మదర్ థెరిసా జీవిత విశేషాలను విద్యార్థులచే చదివించడం జరిగిందనీ, బీదలకు, ఆపన్నులకు తన శక్తినంత ధారపోసి సేవలందించిన మదర్ థెరిసా జీవిత విధానాన్ని విద్యార్థులకు వివరించడం జరిగిందనీ గ్రంధాలయ శాఖ అధికారి తెలిపారు. గ్రామపంచాయతీ వార్డు సభ్యులు మద్దిపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ మదర్ థెరిసా ప్రపంచానికి తల్లిలాంటిది అని మహోన్నత మానవతా మూర్తి అని విద్యార్థులందరూ సేవా దృక్పథంతో ఉండాలని అన్నారు అనంతరం విద్యార్థులకు స్నాక్స్ అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకుడు కే సుమన్ కుమార్ రిసోర్స్ పర్సన్స్ ఎన్ గౌతమ్, వి.మణికంఠ పాల్గొన్నారు.

# ఎదురెదురుగా వస్తున్న రెండు మోటార్ సైకిళ్ళు ఢీ

**- ఒకరు మృతి, ముగ్గురికి గాయాలు**



**రావులపాలెం, జూన్ 07 (ప్రభాతవార్త) :** రావులపాలెం మండలం ఊబలంక వద్ద మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రావులపాలెం-బొబ్బర్లంక ప్రధాన రహదారిపై ఊబలంక, మెర్లపాలెం గ్రామాల సరిహద్దులో రెండు మోటారు సైకిళ్లు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో రావులపాలెం గ్రామానికి చెందిన కోట్ల లక్ష్మణరావు (48) తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతిచెందాడు. మరొక ముగ్గురికి తీవ్ర గాయాలు కావడంతో కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అలాగే మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు రావులపాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా వేములమ్మ అమ్మవారి ప్రతిష్టా మహోత్సవం



**రౌతులపూడి, జూన్ 7 (ప్రభాతవార్త) :** రౌతులపూడి నుండి గిడజాం వెళ్లే ఆర్ అండ్ బి రోడ్ లో బీబీ పట్నం సెంటర్ వద్ద దాతల సహకారంతో నిర్మించిన వేములమ్మ తల్లి ఆలయములో ఘనంగా అమ్మవారి ప్రతిష్ఠా మహోత్సవాన్ని బుధవారం ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణాలతో గర్తన్యాసం, రత్నాన్యాసం, పీఠ పూజ, నవరత్నా నిక్షేపణ, పచ వీర్య నిక్షేపములు, యంత్ర ప్రతిష్ట, విగ్రహ పాద ప్రతిష్టలు, మహా పూర్ణహుతి, ప్రాణ ప్రతిష్ట, కోస్మాండచ్ఛేదన, దృష్టి గోదర్శనం, అగ్ని ఉద్వాసన, పండిత ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. సర్పంచ్ వడల్లా సత్యనారాయణ, ఉప సర్పంచ్ సుర్ల అమ్మన్న తాతీలు, సామిరెడ్డి రమణ ఎమ్మెల్యేకు ఆహ్వానం పలికారు. వేద పండితులు ఆయనకు ఆశీర్వచనం చేశారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వహించిన మహా అన్నదానంను భక్తులు స్వీకరించారు. వేద పండితులు ద్వాదశి లక్ష్మీ గణపతి శాస్త్రి, పుల్లేటికుర్తి సత్యనారాయణ శాస్త్రి, ఆకెళ్ళ కృష్ణమూర్తి ప్రతిష్టను నిర్వహించారు. మండలంలోని కోడూరులో ధ్వజస్తంభారోహణ జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లంక సుజాత శ్రీను, గ్రామస్తులు పాల్గొన్నారు.

# భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలి



**అంబాజీపేట, జూన్ 07, (ప్రభాతవార్త) :** అంబాజీపేట మండల పరిషత్ అధ్యక్షుడు గాను, జడ్పిటిసి సభ్యుడిగాను పదవి బాధ్యతలు నిర్వహించిన దాసరి వీర వెంకట సత్యనారాయణ బొంతు గంగాధరరావు (పెదబాబు)లు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని పి.గన్నవరం నియోజవర్గ కో-కన్వీనర్ నామన రాంబాబు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్ బాబులు అన్నారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దాసరి వీర వెంకట సత్యనారాయణ, బొంతు పెదబాబుల పుట్టినరోజు సందర్భంగా కేకులు కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మీరు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బీసీలకు రాజకీయంగా పెద్దపీట వేసిందని, రాజకీయాలకు దూరంగా ఉన్న బీసీ సామాజిక వర్గాలను తెలుగుదేశం పార్టీ ఉన్నత స్థాయికి తీసుకు వచ్చిందన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలో బీసీలకు రక్షణ చట్టం ప్రవేశపెట్టి బీసీలకు మరింత ధైర్యాన్ని తెచ్చిపెట్టిందన్నారు. అనంతరం వారిరువురిని దుశ్శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పుల్లేటికుర్రు సర్పంచి జల్లి బాలరాజు, ఎంపీటీసీ సభ్యులు పబ్బినీడి రాంబాబు, నాయకులు గణపతి వీర రాఘవులు, అరిగెల బలరామమూర్తి, సంసాని పెద్దిరాజు, నాగాబత్తుల వెంకట సుబ్బారావు, చిన్నం బాల విజయరావు, మందపాటి కిరణ్ కుమార్, మందపాటి అనిత, మట్టపర్తి భారతి, గుమ్మడి నాగమణి, వక్కలంక బుల్లియ్య, నేదునూరి వెంకటరమణ, ఆకుల సూరిబాబు, దొమ్మేటి సురేష్, కొప్పినీడి ఈశ్వరరావు, పళ్ళ శ్రీను, సేరు శ్రీను, పెదపూడి శ్రీను, మంద రాజేష్, యాగన రాము, నేదునూరు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రతిభకు మానవతా ప్రోత్సాహం

**గోపాలపురం జూన్ 07, (ప్రభాతవార్త) :** ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే కాకుండా, ప్రతిభ చూపించిన విద్యార్థులకు సైతం ప్రోత్సాహం ఇస్తున్న మానవతా సంస్థ సేవలు, కృషి అభినందనీయమని గోపాలపురం ఎంపీపీ ఉండవల్లి సత్యనారయణ అన్నారు. గోపాలపురం మండలంలో పదవ తరగతి ఫలితాల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థులకు జిల్లా మానవతా విద్యా నిధి అలపాటి నాగేశ్వరరావు తల్లిదండ్రులు కీ.శే అర్జునరావు, కమలావతిల జ్ఞాపకార్థం విద్యార్థులకు నగదు ప్రోత్సాహం, ప్రసంసా పత్రం, మెమంటోను అందజేశారు. స్థానిక శర్వాణి స్కూల్ ఆవరణలో మండల చైర్మన్ జొన్నలగడ్డ రాంబాబు అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మండల పరిధిలో పదవ తరగతిలో విశేష ప్రతిభ కనబర్చిన మండల స్థాయిలోని ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకున్న విద్య కుసుమాలకు, అదేవిధంగ మండల పరిధిలోని ప్రతి జడ్పీ హై స్కూలుకు చెందిన ప్రథమ స్థాయిలో నిలిచిన విద్యార్థులకు నగదు పురస్కారాలను ఎంపీపీ మరియు మానవతా స్వచ్చందా సేవ సంస్థ ప్రతినిధుల చేతుల మీదుగా అందించారు. 577 మార్కులు సాధించి ప్రథమ మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన జగన్నాధపురానికి చెందిన పప్పుల హర్ష వర్షినికి రూ.10 వేల ప్రోత్సాహక బహుమతి, రాజాంపాలెం హై స్కూలుకు చెందిన ఎం.లేఖన 571, 3వ స్థానంలో నిలిచిన రాజంపాలెం విద్యార్థిని ఎం రేష్మ లక్ష్మీ సావిత్రి 560 మార్కులతో తృతీయ స్థానం సాధించి రూ.2,500 నగదు ప్రోత్సహకాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఉండవల్లి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా



ప్రభుత్వ పాటశాలల్లో మౌలిక వసలతో పాటు నిపుణులైన బోధన సిబ్బంది ద్వారా విద్యను అందిస్తుందన్నారు. మానవతా జిల్లా చైర్మన్ రామిశెట్టి గంగాధర్ మాట్లాడుతూ.. మానవతా సంస్థ పేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు నిమిత్తం రూ.కోటి నిధిని ఏర్పాటు చేసి వాటి నుంచి వచ్చు ఆదాయం ద్వారా పేద విద్యా కుసుమలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తోందన్నారు. అదేవిధంగా మండలంలోని మిగిలిన 8 పాఠశాలల ప్రథమ శ్రేణిలో నిలిచిన విద్యార్థులకు రూ.1000 చొప్పున నగదు బహుమతి, మెమోంటోలను ఇచ్చి సత్కరించారు. అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులు దుస్సాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మనవత నాయకులు కేసిరాజు రాజ్ కుమార్, బలుసు సత్యనారాయణ, ప్రభాకర్, బూరెడ్డి వాసు, శ్రీరామ్, రాజు, శర్వాణి ప్రిన్సిపాల్ ఫణికుమార్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ధైర్యం, శక్తి, గౌరవం కల్పించిన ముఖ్యమంత్రి జగన్

**(5వ పేజీ తరువాయి)**

చూస్తే ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. మీరు ఇళ్లు కట్టుకొని ఆరు నెలల్లో గృహ ప్రవేశాలు జరుపుకోవాలని కోరుకుంటున్నారు. కాకినాడ అర్బన్ లబ్ధిదారులకు కొమరగిరిలోని భారీ అవుట్‌లో స్థలాలు కేటాయించామని.. అక్కడ ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. రహదారులు, విద్యుత్, తాగునీరు తదితర మౌలిక వసతులు కల్పిస్తున్నామని.. ఇక్కడి లేఅవుట్‌లోనూ ప్రాథమిక మౌలిక వసతులు కల్పిం చనున్నట్లు వెల్లడించారు. జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ తాగునీటి కుళాయి కనెక్షన్ ఇవ్వనున్నట్లు కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ చొల్లంగి లేఅవుట్‌లో సరికొత్త ఊరు సాక్షాత్కారం కానుందని పేర్కొన్నారు. నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ల పథకం కింద కాకినాడ అర్బన్ పరిధిలోని 33 వేల మంది లబ్ధిదారులకు కొమరగిరితో పాటు వివిధ చోట్ల ఇళ్ల స్థలాల పట్టాలు అందించడం జరిగిందన్నారు. కోవిడ్ కారణంగా కొందరు లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలను అప్పగించే కార్యక్రమంలో కొంత జాప్యం జరిగిందని.. ఇప్పుడు సమస్యలన్నీ తొలగి చొల్లంగి లేఅవుట్‌లో స్థలాలను లబ్ధిదారులకు అప్పగిస్తున్నట్లు వెల్లడించారు. ఇంతమందికి ఇళ్లు ఇచ్చే అవకాశాన్ని మాకు కల్పించినందుకు మేమెంతో అదృష్టవంతులమని పేర్కొన్నారు. మెరక పనులతో కలిపితే చొల్లంగిలో ఎకరాకు రూ. కోటి వరకు ఖర్చయిందన్నారు. ఇక్కడ గజం రూ. 15 వేలు ఉందని.. ఆ లెక్కన చూస్తే ప్రతి మహిళ చేతిలో ఏడున్నర లక్షల రూపాయల ఆస్తిని పెడుతున్నట్లు వివరించారు.

త్వరలోనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం కానున్నాయని.. ఓ మంచి కాలనీ అవుతుందని అన్నారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సీహెచ్ నాగ నరసింహారావు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యం సాధించడం ద్వారా ఉద్యోగాలు సాధించగలరు : జేసీ తేజ్ భరత్

**(5వ పేజీ తరువాయి)**

సరైన ఉద్యోగ అవకాశాలు పొందడానికి 22 నుంచి 32 ఏళ్ల మధ్యలో మాత్రమే సారిన సమయం అన్నారు. ఆలోగా ఒక స్థిరమైన ఆదాయం వచ్చే రంగంలో యువత నిలదొక్కుకుని, కుటుంబానికి అండగా నిలవాలని కోరారు. కమ్యూనిటీ స్కిల్స్, ఆర్టిఫీషియల్ స్కిల్స్ పెంచుకోవాలని, అటువంటి వారికి అవకాశాలు వెతుక్కుంటూ వస్తాయని తేజ్ భరత్ అన్నారు. అందరూ ప్రభుత్వా ఉద్యోగాలు కోసం మాత్రమే కాకుండా అందుబాటులో ఉన్న అవకాశాలు సద్వినియోగం చేసుకుంటూ, ప్రభుత్వ ఉద్యోగాల కోసం పోటీ పరీక్షలకు హాజరై విజయం సాధించాలన్నారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు జోడాల వెంకట్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాంతాల నిరుద్యోగులు యువతను దృష్టిలో పెట్టుకొని ఈ జాబ్ మేళాను నిర్వహించామన్నారు. ఈరోజు ఉద్యోగ మేళాలో 21 కంపెనీలు, 900 లకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పన ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వికాస మేనేజర్ సత్యనారాయణ మానవత అధ్యక్షుడుహో జోడాల వెంకటేశ్వరరావు, కరిబం డి డిగ్రీ కళాశాల డైరెక్టర్ త్రినాధ స్వామి, మాజీ అధ్యక్షులు గుప్త, సభ్యులు చిన సుబ్బారావు, రమేష్ వివిధ కంపెనీల ప్రతినిధులు, నిరుద్యోగ యువతి యువకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గోపాలపురంలో శతాధిక వృద్ధురాలు నాగరత్నం మృతి



**రావులపాలెం, జూన్ 07 (ప్రభాతవార్త) :** రావులపాలెం మండల గోపాలపురంలో శతాధిక వృద్ధురాలు సోమిశెట్టి నాగరత్నం (101) వయోభారంతో బుధవారం కన్నుమూసింది. నాగరత్నం భర్త సోమిశెట్టి సుబ్బారావు మూడేళ్ల క్రితం మరణించాడు అప్పటికే ఆయన వయస్సు 104 యేళ్లు, దంపతులు ఇద్దరూ వందేళ్లు పైనే జీవించారని కుటుంబ సభ్యులు తెలిపారు. నాగరత్నం మృతితో పెద్ద దిక్కు కోల్పోయామని కన్నీరు మున్నీరుగా విలపించారు. నాగరత్నంకు ఐదుగురు కుమారులు, ఒక కుమార్తె, మనుమలు, మనుమరాండ్రు, ముని మనుమలు, మనుమరాండ్రలతో కలిపి సుమారు ముప్పై మంది పైగా కుటుంబ సభ్యులున్నారు. ఆమె మృతి పట్ల కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, టిడిపి రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ తదితరులు సంతాపం వ్యక్తం చేసారు. గ్రామంలో నాగరత్నం భౌతిక కాయానికి కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు.

# మత్స్య శాఖ మాయాజాలం...ఆక్వా జోన్‌లో ఉన్న సబ్సిడీ రాక రైతులు ఇక్కట్లు పట్టించుకోని అధికారులు



**అల్లవరం, జూన్ 07 (ప్రభాతవార్త) :** రైతులు చెరువులు పది ఎకరాలలోపు ఆక్వా జోన్‌లో ఉంటే సబ్సిడీ వస్తుందని మత్స్య శాఖ అధికారులు చెబుతున్నారు. పది ఎకరాలలోపు ఉండి ఆక్వా జోన్లో ఉన్న చెరువులకు సబ్సిడీ రాక అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న మత్స్య శాఖ అధికారులు పట్టీ పట్టనట్లుగా ఉంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సామంతకు, ఎస్ పల్లి పాలెం, మొగలమూరు, కొమరగిరిపట్నం కోడూరుపాడు తదితర గ్రామాల్లో 10 ఎకరాలలోపు ఉన్న రైతులకు విద్యుత్ సబ్సిడీ రాక ఇబ్బందులు పడుతున్నారు జిల్లా కలెక్టర్ మత్స్య శాఖ అధికారులు రైతులు భూమి రికార్డులను పరిష్కరించి సబ్సిడీ వచ్చేలాగా చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

# గడప గడపకూ సంక్షేమం... ఇదే జగనన్న ప్రభుత్వ లక్ష్యం



**రావులపాలెం, జూన్ 07 (ప్రభాతవార్త) :** రావులపాలెం మూడవ సచివాలయం పరిధిలో నాల్గవ రోజు ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. బుధవారం సీఆర్సీ రోడ్డులో ప్రతీ ఇంటికీ వెళ్ళి ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. రాష్ట్రంలో అర్హత గల ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించడమే జగనన్న ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు. అనంతరం సీఆర్సీ రోడ్డులో 32 లక్షల పంచాయతీ నిధులతో నిర్మించిన సీసీ రోడ్లు, కల్వర్టులు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాడేపల్లి నాగమణి, జడ్పిటిసి కుడిపూడి శ్రీనివాస్, ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, ఎంపిటిసి బొక్కా ప్రసాద్, కర్రి వీర్రెడ్డి, జవ్వాది రవిబాబు, పితాని రాంబాబు, మన్యం భాను తదితరులు పాల్గొన్నారు.

# గురువారం మత్స్యకారుల ఫించన్లు పంపిణీ : ఎమ్మెల్యే గొల్లపల్లి

**యానాం జూన్ 7, (ప్రభాతవార్త) :** యానాం నియోజకవర్గం యానాం మత్స్యశాఖ ద్వారా కొత్తగా మంజూరైన 252 మంది మత్స్యకారులకు గురువారం ఉదయం ఫించన్లు పంపిణీ చేయనున్నట్టు ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తెలిపారు.స్థానిక మత్స్యశాఖ కార్యాలయంలో ఈ ఫించన్లను పంపిణీ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.

# ఉద్యమ సహచరణి రాధామణికి జోహార్లు



**అమలాపురం, జూన్ 7, (ప్రభాతవార్త) :** హైదరాబాదులో మరణించిన వత్సవాయి రాధామణికి అమలాపురం ఎంప్లాయిస్ హోమ్ లో బుధవారం యుటిఎఫ్ కార్యకర్తలు ఘన నివాళి అర్పించారు. రాధామణి చిత్రపటానికి ఎమ్మెల్సీ ఐ.వి.వెంకటేశ్వరరావు పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ ఐ.వి మాట్లాడుతూ అమలాపురం పట్టణ ఉపాధ్యాయురాలుగా, యుటిఎఫ్ కార్యకర్తగా, రాష్ట్ర కౌన్సిలర్‌గా, వత్సవాయి సూర్యనారాయణ రాజు జీవిత భాగస్వామిగా, ఉద్యమ సహచరిణిగా యూటీఎఫ్ ఉద్యమానికి చేసిన సేవలు చాలా గొప్పవని కొనియాడారు. ముఖ్యంగా ఎంప్లాయిస్ హోమ్‌ను తీర్చిదిద్దడంలో తన వంతు కృషి చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ జిల్లా సహా అధ్యక్షుడు కృష్ణంరాజు, సీనియర్ నాయకులు టి.శ్రీరామ్మూర్తి, జిల్లా సహాధ్యక్షులు శిరోమణి,జిల్లా కార్యదర్శి రమణ, బేతినీడి శ్రీనివాస్, విశ్వప్రసాద్, చంద్రకళ, కేశవరావు, బి.ఎన్. వెంకటేశ్వరరావు, ఐ ఎస్ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మండల ఇంజనీరింగ్ అధికారిగా మురళీకృష్ణ

**ఆలమూరు జూన్ 7, (ప్రభాతవార్త) :** కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండల ఇంజనీరింగ్ అధికారిగా కె మురళీకృష్ణ బాధ్యతలు స్వీకరించారు. ఈయన ప్రస్తుతం రాజమహేంద్రవరం డిప్యూటీ ఇంజనీర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం బదిలీలు నేపథ్యంలో ఆలమూరు మండలం ఇంజనీరింగ్ అధికారిగా నియమితులై ఈ మేరకు బాధ్యతలు తీసుకున్నారు. మండల ఇంజనీరింగ్ అధికారిగా ఇప్పటివరకు వీరభద్రరావు బాధ్యతలు నిర్వహించారు. ఈయన ఆలమూరు, కొత్తపేట, రావులపాలెం, ఆత్రేయపురం మండలాల ఇంజనీరింగ్ అధికారిగా గత మూడు సంవత్సరాలుగా బాధ్యతలు నిర్వహించిన సంగతి తెలిసిందే. మురళీకృష్ణ గతంలో ఆలమూరు మండల ఇంజనీరింగ్ జేఈగా పనిచేసిన అనుభవం ఉంది. మండల ఇంజనీరింగ్ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన మురళీకృష్ణను పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు అభినందించారు.

# పోషకాహారం లోపం పిల్లలకు నగదు జమ



**దేవరపల్లి మే 7 (ప్రభాతవార్త):** బంగారు కొండ కార్యక్రమంలో భాగంగా బుధవారం దేవరపల్లిలో పోషకాహారం లోపంతో గుర్తించిన తొమ్మిది మంది పిల్లలకు పోషకాహారం లోపం పోవుటకు పిల్లలను అడాప్ట్ చేసుకున్న గ్రామ పెద్దలు ఒక్కొక్కరికి మూడు వేల రూపాయలు చొప్పున చెల్లించడం జరిగింది. దీనికి సంబంధించిన నగదును హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ నందు చెల్లించి సంబంధిత పత్రాలను ఎంపీపీ కె వి కె దుర్గారావు, ఎంపీడీవో కృష్ణంరాజు,లకు ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి అందజేశారు.

# డ్రైన్ మరమ్మతులు చేపట్టండి మహాప్రభో



**అల్లవరం, మే 7 (ప్రభాతవార్త):** దేవగుప్తం నుండి ఎస్ పల్లి పాలెం వెళ్లే డ్రైన్ మెరకగా ఉండటం వలన భారీ వర్షాల వల్ల పంట పొలంలో ముంపు నీరు దిగే మార్గం లేకపోవడం వలన 200 ఎకరాలు వరి పంట పొలం నష్టం జరుగుతోంది. దానివల్ల మూడు సంవత్సరాల నుంచి తొలకరి పంట నాట్లు వేయడం లేదు . డ్రైన్ మరమ్మతులు పనులు చేపట్టి రైతులు తొలకరి పంట నాట్లు వేసుకునేందుకు చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. పలుసార్లు డ్రైన్ మరమ్మతులు చేయాలని అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. అయినా నిధులు మంజూరు కాలేదని డ్రైన్ శాఖ అధికారులు సాకులు చెపుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, డ్రైన్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి డ్రైన్ మరమ్మతుకి నిధులు మంజూరు చేయాలని రైతులు కోరుతున్నారు.

# రానున్న రోజుల్లో బాధ్యతలను పంచుకోవాలి : పెందుర్తి



**కోరుకొండ జూన్ 7 (ప్రభాతవార్త):** రానున్న ఎన్నికలను ఎదుర్కొనేందుకు ప్రతి ఒక్క కార్యకర్త బాధ్యతలను పంచుకోవాలని రాజానగరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పెందుర్తి వెంకటేష్ సూచించారు. బుధవారం టిడిపి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని కోరుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలే దేవుళ్ళు, సమాజమే దేవాలయం అని దివంగత నేత ఎన్టీ రామారావు ప్రజలనే నమ్ముకోమని చెప్పే వారిని, ప్రజల్లో మనోధైర్యం తీసుకొచ్చేదే తెలుగుదేశం పార్టీ అని పేర్కొన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త గ్రామాలలో ప్రజల వద్దకువెళ్ళినప్పుడు లీడర్షిప్‌ని పరిగణనలోకి తీసుకోండి కానీ కులాన్ని పరిగణనలోకి తీసుకోకండి అని తెలిపారు. తెలుగు దేశం పార్టీపై అభిమానం ఉన్న వారినే గుర్తించి నాయకులుగా చేయండని, అధిష్టాన నిర్ణయం ప్రకారం అందరూ సహకరించి పనిచేయాలని కోరారు. నియోజకవర్గంలో ప్రతి మూడు గ్రామాలకు ఒక నాయకుడుగా బాధ్యత వహించాలని, వారిపై ఇంకొకరు పర్యవేక్షకుడుగా నియమిస్తామని అన్నారు. ఇటీవల కాలంలో రాజమహేంద్రవరంలో నిర్వహించిన మహానాడులో ప్రకటించిన మేనిఫెస్టోలో తెలిపిన మహిళాశక్తి, యువగళం, అన్నదాత, ఇంటింటికి నీరు, బీసీలకు రక్షణ చట్టం, పూర్ టు రిచ్, ఈ ఆరు అంశాలను ప్రతి గ్రామంలో ప్రజలకు తెలిసే విధంగా వివరించాలని ఆ పనికికార్యకర్తలు, నాయకులు, కృషి చేయాలని కోరారు. ఇదిలా ఉండగా పోలీస్ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లిందని, కోరుకొండ కొండపై డిబ్బీలు దొంగతనం జరిగితే ఎవరో అనామకులను అరెస్టులు చేశారని, అలాగే ఇటీవల జరిగిన హత్య కేసులో కూడా ఇంటి వారినో లేక కూడా ఉన్నవారినో అరెస్టులు చేస్తారని భావిస్తున్నానన్నారు. ఈ హత్యను తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. ఇలాంటి దొంగతనాలు, దుస్సంఘటనలు జరగకుండా నియంత్రించే కార్యక్రమంలో భాగంగా ప్రతి షాపుల దగ్గర సీసీ కెమెరాల పేరుతో వసూలు చేసిన డబ్బులు పోలీసు వారు ఏం చేశారని, కెమెరాలు ఎక్కడ అమర్చారని ఆరోపించారు. నియోజకవర్గంలో ఎక్కడ చూసినా దోపిడీలు, కబ్జాలు, కొండలు, మట్టి ఇసుక దోపిడీలు, బ్లేడ్ బ్యాచ్‌ల అగత్యాలు, ఆఖరికి కోళ్లు మేకలు, పశువులను దొంగిలించి అమ్మేసుకునే పరిస్థితి తయారయిందని తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. 2014-19 వరకూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కనిపించని రౌడీయిజం, 2019 తర్వాత ఈ నాలుగు సంవత్సరాలలో ఎక్కడినుండి తయారైందని, అటువంటి వారికి కొమ్ముకాస్తుంటేనే ఈ బ్యాచులు పేట్రేగిపోతున్నారని ఆరోపించారు. పోలీసు రెవెన్యూ వ్యవస్థ వారి కళ్ళ ముందే ఇన్ని దోపిడీలు జరుగుతుంటే కళ్ళకు గంతలు కట్టుకున్నారా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి మళ్ల అవతారం, సీనియర్ నాయకులు రొంగళి శ్రీను, మాజీ సర్పంచ్ తెలగంశెట్టి శ్రీను, క్లస్టర్ ఇంచార్జ్ అడపా వీరబాబు, ఎంపీటీసీ పీతా శ్రీను, కట్టా సత్తిబాబు, సర్పంచ్ దూది కాంతారావు, ఫిషర్మెన్ అధ్యక్షులు కందికట్ల మణి, బలిరెడ్డి రాజు, మాజీ సర్పంచ్ అప్పారావు, మాత ప్రభు, దాశెట్టి శ్రీను, బుద్ధ బ్రహ్మాజీ, సూరిశెట్టి చిన్నారి, ఖండవల్లి లక్ష్మి, క్లస్టర్ ఇంచార్జ్ సంగీతం సత్యనారాయణ, పరసా శ్రీను, కొయ్యా సామ్యూల్, వార్డు మెంబర్ కృష్ణవేణి, జేమ్స్, పలువురు నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఆంగ్ల భాషపై పట్టు సాధించాలి

## ముగిసిన ఉచిత ఆంగ్ల భాషా శిక్షణా తరగతులు

**అంబాజీపేట, జూన్ 07, (ప్రభాతవార్త) :** మాతృభాషతోపాటు ఆంగ్ల భాష పై పట్టు సాధించడం ద్వారా ఉన్నత ఉద్యోగ అవకాశాలు పొందగలుగుతారని ఎంఈఓ జెవీఎల్. కనకదుర్గ, తహసీల్దార్ టి. మంగతాయారు, ఎస్సై ఎ.చైతన్యకుమార్‌లు అన్నారు. హైదరాబాద్‌కు చెందిన శ్రీ వినాయక యాడ్స్ ఆధ్వర్యంలో అంబాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 30 రోజుల పాటు నిర్వహించిన ఉచిత ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్ శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమం హెచ్‌ఎం. బీర హనుమంతరావు అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిక్షణా కాలంలో నేర్చుకున్న ఇంగ్లీష్‌ను ప్రతీ రోజు చదువుకోవడం వల్ల ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సమాజంలో ఉన్నత స్థానానికి ఎదిగిన వారు సమాజానికి సేవ చేయాలనే దృక్పథం రావడం పట్ల వినాయక యాడ్స్ అధినేత బొక్కా వినాయకరావును పలువురు ప్రత్యేకంగా అభినందించారు. స్థానిక ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన వినాయకరావు విద్యపై ఉన్న మక్కువతో నేటి విద్యార్థులు ఆంగ్ల



భాషపై పట్టు సాధించాలని ఉచిత శిక్షణా తరగతులు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్ పై నిర్వహించిన పోటీల్లో విజేతలైన ఎస్.రమ్య, వి.ఐశ్వర్య, పి.సూర్య మోహన్‌లకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్వా కమిటీ చైర్మన్ కామిశెట్టి మధుబాబు, బొక్కా అర్జునరావు, బొంతు రమేష్, మేడిద జానీ, కొర్లపాటి వెంకటేశ్వరరావు, వీరా సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# భూమిపూజ చేసిన ఎమ్మెల్యే జక్కంపూడి



**సీతానగరం జూన్ 7, (ప్రభాతవార్త) :** మండలంలో చిన్న కొండేపూడి కోదండ రామాలయం పునర్నిర్మాణానికి శాసనసభ్యులు జక్కంపూడి రాజా శంకుస్థాపన చేశారు. సుమారు 50 లక్షల రూపాయలతో ఆలయాన్ని పునర్నిర్మిస్తుండగా శంకుస్థాపన కార్యక్రమంలో అనేక మంది గ్రామస్థులు, నాయకులు పాల్గొనగా శంకుస్థాపన చేశారు. ఈ ఆలయాన్ని 1938వ సంవత్సరంలో నిర్మించగా ఈరోజు పునర్నిర్మాణం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, పెదపాటి రమేష్ బాబు, చల్లమల్ల సుజిరాజు, కొండ్రపు ముత్యాలు, చిదిపి బంగారయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం రెడ్ క్రాస్ మండల చైర్మన్ గా నియమితులైన దాసరి కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి రమేష్ బాబును శాసనసభ్యులు రాజా పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

**ఎమ్మెల్యేకు ధన్యవాదాలు :**

మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా అభివృద్ధి కోసం క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఎమ్మెల్యే జక్కంపూడి రాజా కృషితో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సీహెచ్‌సీ గా మారడం పట్ల పలువురు శాసనసభ్యులు రాజాకి ధన్యవాదాలు తెలిపారు. ఎన్నిల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న వ్యక్తి ప్రతీ హామీని అమలు చేయాలన్న సంకల్పం కల పార్టీ వైసీపీ పార్టీ అని మండల వైసీపీ నాయకులు అన్నారు.

# ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభం



**యు.కొత్తపల్లి, జూన్ 7 (ప్రభాతవార్త):** ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభంతో స్థానికులు బెంబేలెత్తుతున్నారు. మండలంలోని కొండెవరం జిల్లా పరిషత్ పాఠశాలకు వెళ్లే దారిలో పిరమళ్ళ స్తంభం వద్ద ఉన్న విద్యుత్ స్తంభం ఏ క్షణాన పడిపోతుందోనని భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇదే రహదారిలో రోజు 100 కు పైగా విద్యార్థులు వెళుతుంటారు. వర్షాకాలం వస్తుండడంతో గాలులు విచే అవకాశం ఉంది. దీంతో స్తంభం ఏ క్షణాన పడిపోతుందో చెప్పలేని పరిస్థితి. ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకుని ప్రమాదం జరగకముందే స్తంభం మార్చాలని స్థానికులు కోరుతున్నారు.

# బిజేపీని బలోపేతం చేయాలి



**అయినవిల్లి, జూన్ 7 (ప్రభాతవార్త) :** బిజేపీని బలోపేతం చేయడానికి ప్రతీ కార్యకర్త సైనికుడిలా కృషి చేయాలని పి.గన్నవరం నియోజకవర్గ కన్వీనర్ చీకురమెల్లి వెంకటేశ్వరరావు కోరారు. మండలంలోని ముక్తేశ్వరంలో నియోజకవర్గ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షుడు కర్రి చిట్టిబాబు పాల్గొని మాట్లాడుతూ మోదీ 9 సంవత్సరాల పరిపాలనలో అందించిన సంక్షేమ పథకాలను పోలింగ్ బూత్ స్థాయిలో నియోజకవర్గంలో విస్తృతంగా కార్యకర్తలు ప్రచారం నిర్వహించాలని కోరారు. నియోజకవర్గంలో మిగిలిన పోలింగ్ బూత్ కమిటీలను వేగంగా పూర్తి చేయాలన్నారు. నియోజకవర్గ కన్వీనర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మోడీ 9 సంవత్సరాల పరిపాలన పురస్కరించుకొని సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమానికి మోడీ అందించిన విజయాలను (నవ వసంతాలు, నవ కుసుమాలు) ఇంటింటా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. జూన్ 21వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ఇంటింటా కార్యక్రమంలో భాగంగా బూత్ స్థాయిలో విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండల అధ్యక్షులు ఎర్రంశెట్టి సాయిబాబు, కుడుపూడి చంద్రశేఖర్, మెండ ఆదినారాయణ, వేగి వెంకటేశ్వరరావు, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు యనమదల రాజ్యలక్ష్మి, కొప్పనాతి శ్రీరామచంద్రమూర్తి, విల్ల దొరబాబు, వేటుకూరి శ్రీనివాసరాజు, యనమదల వెంకటరమణ, పసలపూడి శ్రీనివాస్, ముసి సత్యనారాయణ, మోకా ఆదిలక్ష్మి, తపట్ల అమ్మిరాజు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే రిజర్వేషన్ కౌంటర్ యధాస్థానంలో నడపాలి : కలెక్టర్‌కు ఎమ్మెల్సీ ఐ.వి విజ్ఞప్తి



**అమలాపురం టౌన్, జూన్ 07 (ప్రభాతవార్త) :** రైల్వే రిజర్వేషన్ కౌంటర్ ను ముగిస్తూ హెడ్ పోస్ట్ ఆఫీస్‌కు మార్చవద్దని కలెక్టర్‌కు ఎమ్మెల్సీ ఐ.వి విజ్ఞప్తిని లేఖ ద్వారా తెలియజేశారు. ఆన్ లైన్ లో టికెట్ బుకింగ్ చేసుకోలేని వారు డైరెక్టుగా రైల్వే బుకింగ్ కౌంటర్లో టికెట్లు తీసుకుంటున్నారు. జిల్లా కేంద్రంగా ఉన్న అమలాపురంలో గత రెండు దశాబ్దాలుగా నడుస్తున్న ఈ కౌంటర్‌ను పోస్ట్ ఆఫీస్‌కు మార్చడం పట్ల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పోస్ట్ ఆఫీసులో దీనికి సంబంధించి అదనపు సిబ్బందిని నియమించకపోవడం, ఉన్న సిబ్బందికి ప్రోపర్ ట్రైనింగ్ యివ్వకుండా కౌంటర్‌ను నడపడం సరళం కాదు. రైల్వే టికెట్ బుకింగ్ కౌంటర్ తరలింపుని నిలుపుదల చేసి యధాస్థానంలో నడిచేటట్లు జిల్లా కలెక్టర్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం వారు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఎమ్మెల్సీ ఐ.వి లేఖ ద్వారా విజ్ఞప్తి చేయడం జరిగింది.

# వరసిద్ధి వినాయక విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గొల్లపల్లి



**యానాం, జూన్ 7 (ప్రభాతవార్త) :** యానాం నియోజకవర్గం యానాంలోని జిఎన్.నాయుడు కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయంలో స్వామి వారి ప్రతిష్టా మహోత్సవం వైభవంగా జరిగింది. బుధవారం ఆలయ కమిటీ, భక్తులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పాల్గొని ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు. ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అన్న సమారాధనను ఎమ్మెల్యే ప్రారంభించారు.అనంతరం కొంతసేపు ప్రజలకు వడ్డన చేశారు. ముందుగా ప్రతిష్ట సందర్భంగా వేద పండితులు పలు పూజా కార్యక్రమాలు ఘనంగా జరిపించారు. కమిటీ ప్రతినిధులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు. అన్న సమారాధనకు ప్రజలు భారీగా తరలి వచ్చారు.

# జే టాక్స్‌పై నిలదీసిన మాజీమంత్రి గొల్లపల్లి



**మలికిపురం జూన్ 7 (ప్రభాతవార్త) :** దిండి గ్రామంలో అదనంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు గారు సందర్శించి అక్కడ ట్రాక్టర్లు, లారీల నుండి బలవంతంగా వసూలు చేస్తున్న ఉద్యోగస్తులను మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు నిలదీశారు. ఈ సందర్భంగా మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ రైతు ట్రాక్టర్ మట్టిని తీసుకుని వెళుతుంటే 200 రూపాయలు, రైతు ఒక చేను నుండి ఇంకో చేను లోకి ట్రాక్టర్ మట్టి తీసుకుని వెళుతుంటే 300 రూపాయలు, మూడు యూనిట్‌ల కంకర లారీ నుండి1900 రూపాయలు, అయిదు యూనిట్లు లారీ నుండి 3300, ఆరు యూనిట్ల లారీ నుండి 3900 రూపాయలను దౌర్జన్యంగా వసూలు చేస్తూ ప్రజల పై ఆర్థిక భారం పెంచేస్తూ రక్తం పీడిస్తున్నారని, ట్రాక్టర్లు, లారీల పై దోపిడీ చేస్తున్నారని అన్నారు. ఈ అదనపు చెక్ పోస్టుని తొలగించకపోతే దీనిపై ప్రజా సహకారంతో తొలగించే వరకు ఉద్యమం చేస్తామని మాజీమంత్రి గొల్లపల్లి అన్నారు. ఈ కార్యక్రమంలో కసుకుర్తి త్రినాధస్వామి, చాగంటి స్వామి, పితాని సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సమ్మాన్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**గోపాలపురం జూన్ 7 (ప్రభాతవార్త):** పోస్టల్ శాఖ ద్వారా మహిళల కోసం మరొక బృహత్తర పథకం ప్రారంభించినట్లు తాడేపల్లి గూడెం పోస్టల్ సూపరిండెంట్ రామిరెడ్డి తెలిపారు. పోస్ట్ ఆఫీస్‌కి వచ్చిన ఆయన ఈ కొత్త పథకం గురించి వివరించారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా తపాలా శాఖ ప్రారంభించిన ఈ మహిళ సమ్మాన్ సేవింగ్స్ స్కీమ్ ఉప యోగపడుతుందని తెలిపారు. ఈ స్కీమ్ కేవలం మహిళలకు మాత్రమేనని బాలికలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ పథకంలో చిన్న పిల్లల దగ్గర నుండి అన్ని వయసుల వారు డిపాజిట్ చేసుకోవచ్చుని, దాచుకున్న వారికి 7.5% వడ్డీ చెల్లించబడుతుందని తెలిపారు. రూ.వెయ్యి నుండి 2 లక్షల వరకు దీనిలో డిపాజిట్ చేసుకోవచ్చుని, మూడు నెలలకు ఒకసారి కాంపౌండ్ వడ్డీ లెక్కించబడుతుందని, అత్యవసరమై నప్పుడు రద్దు చేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. అన్ని పోస్ట్ ఆఫీస్‌ల్లోను ఈ పథకం అమలులో ఉంటుందని మహిళలు తమ పిల్లల కోసం ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రామిరెడ్డి కోరారు.

## సమ్మర్ ప్రాజెక్టులు విద్యార్థుల భవిష్యత్‌లో ఉపయోగకరం : కమీషనర్ వివిపి నాయుడు



**అమలాపురం టౌన్, జూన్ 7 (ప్రభాతవార్త) :** అమలాపురం పట్టాణానికి చెందిన గునిశెట్టి దేవి శ్రీవల్లీ పవన్ అనే విద్యార్థి రాజమండ్రి శ్రీ చైతన్య స్కూల్‌లో 9వ క్లాస్ చదువుతున్న చేసిన సమ్మర్ ప్రాజెక్ట్‌ను కమీషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్ పూర్తి చేయడంలో ఎంతో ఆసక్తిగా కనబరిచినందుకు పవన్‌ని అభినందించారు. వేసవిలో విద్యార్థులు వ్యవసాయం, మహిళల హక్కులు, బాలికల సంరక్షణ, బాల్య వివాహాలు తదితర అంశాలపై అవగాహన కలిగే విధంగా యాజమాన్యం ప్రోత్సహించడం ప్రశంసనీయంగా పేర్కొన్నారు.


మహారాజశ్రీ కాకినాడ 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

E.A. 14/2023; E.P. 44/2018; O.S. 526/2004

Between:

సి. హెచ్. కాంచనమాల ...పిటీషనర్ / DHr

మరియు

కె. శివ కుమారి ...రెస్పాండెంట్ / JDr

To.

కర్నాసుల శివ కుమారి, భర్త : సత్యనారాయణ, డో. నెం. 48-4-73, గోగు దానయ్యపేట, జగన్నాధపురం, కాకినాడ.

పై గ్రంధములో కోర్టు నుండి రెస్పాండెంట్ అయిన కె. శివ కుమారి గారికి ఎన్నిసార్లు సమన్లు పంపించిన అందుకొనక కాలయాపన చేయుచున్నారు. కనుక శ్రీ కోర్టువారు ఆర్డరు ప్రకారం ది. 19-06-2023వ తేదీన ఉదయం గం. 10-30 ని. లకు మీరు కానీ లేదా మీ వకీలు గారి ద్వారా కానీ హాజరు అయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనిచో మీ పరోక్షమున శ్రీ కోర్టువారు తీర్మానం చేయుదురు.

(శ్రీ కోర్టువారి అనుమతితో)

VENKAT R.B. SHAH,
Advocate
Kakinada.
Cell: 9848137399

KAKINADA
Dt.29-05-2023



మహారాజశ్రీ కాకినాడ 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

E.A. 15/2023; E.P. 44/2018; O.S. 526/2004

Between:

సి. హెచ్. కాంచనమాల ...పిటీషనర్ / DHr

మరియు

కె. శివ కుమారి ...రెస్పాండెంట్ / JDr

To.

కర్నాసుల శివ కుమారి, భర్త : సత్యనారాయణ, డో. నెం. 48-4-73, గోగు దానయ్యపేట, జగన్నాధపురం, కాకినాడ.

పై గ్రంధములో కోర్టు నుండి రెస్పాండెంట్ అయిన కె. శివ కుమారి గారికి ఎన్నిసార్లు సమన్లు పంపించిన అందుకొనక కాలయాపన చేయుచున్నారు. కనుక శ్రీ కోర్టువారు ఆర్డరు ప్రకారం ది. 19-06-2023వ తేదీన ఉదయం గం. 10-30 ని. లకు మీరు కానీ లేదా మీ వకీలు గారి ద్వారా కానీ హాజరు అయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనిచో మీ పరోక్షమున శ్రీ కోర్టువారు తీర్మానం చేయుదురు.

(శ్రీ కోర్టువారి అనుమతితో)

VENKAT R.B. SHAH,
Advocate
Kakinada.
Cell: 9848137399

KAKINADA
Dt.29-05-2023


# పవర్ ఫుల్ క్రికెటర్ అడబాల

## - జాతీయ స్థాయి పోటీలలో రాణింపు
## - విద్యుత్ శాఖకు తెస్తున్న గుర్తింపు



**ఆలమూరు జూన్ 7, (ప్రభాతవార్త) :** విద్యుత్ శాఖలో పనిచేస్తూ ఉద్యోగ నిర్వహణలో గుర్తింపు పొందడమే గాక ఆ శాఖ తరుపున క్రికెట్ ఆడుతూ జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు తీసుకొస్తున్నాడు ఈ యువకుడు. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చొప్పెల్ల పరిధిలో విద్యుత్ శాఖ లైన్ మెన్‌గా విధులు నిర్వహిస్తున్న చెముడులంకకు చెందిన మా మేనల్లుడు అడబాల శ్రీరామకృష్ణ ఓ ప్రక్క తన విధులను సక్రమంగా నిర్వహిస్తూనే మరో ప్రక్క తనకు ఇష్టమైన క్రికెట్ ఆటలో రాణిస్తున్నాడు. చిన్నప్పటి నుండి క్రికెట్ ఆటపై మక్కువ ఉండేది. ఉద్యోగం వచ్చినప్పటికీ ఆ ఆసక్తి ఏమాత్రం తగ్గలేదు. దీంతో ఉన్నతాధికారులు క్రీడలలో ప్రోత్సాహం అందిస్తున్నారు. ఆ శాఖ తరుపున జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఎన్నో పోటీలలో పాల్గొని విజయం సాధించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాడు. బౌలింగ్, బ్యాటింగ్, ఫీల్డింగ్‌లలో ఆల్ రౌండర్ ప్రతిభ కనబరుస్తున్నాడు.

**జాతీయ స్థాయి పోటీలలో ఆరుసార్లు**

జాతీయ స్థాయిలో జరిగే క్రికెట్ పోటీలలో అయిదు సార్లు పాల్గొన్న రామకృష్ణ ఇప్పుడు తాజాగా మరోసారి గుజరాత్‌లో జరిగే పోటీలకు ఎంపికయ్యాడు. కోలకతాలో రెండు సార్లు ఆడగా హైదరాబాదు, భువనేశ్వర్, పంజాబ్‌లలో జరిగిన జాతీయ స్థాయి పోటీలలో విశేష ప్రతిభ కనబరచి అందరి ప్రశంసలు, సత్కారాలు అందుకున్నాడు. విశాఖపట్నంలో విద్యుత్ శాఖ వారు నిర్వహించిన అంతర్ రాష్ట్రాల క్రికెట్ టోర్నమెంట్ల ఎంపిక పోటీలలో ప్రతిభ కనబరచడంతో ఎంపికైనట్లు ఉత్తర్వులు పంపారు. ఈనెల 14 నుంచి 18 వరకూ గుజరాత్ వడోదర స్టేడియంలో 45వ ఆల్ ఇండియా ఎలక్ట్రిసిటీ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తుంది. ఈ పోటీలకు మన రాష్ట్రం నుంచి రామకృష్ణ ఆడబోతున్నాడు. మన రాష్ట్రంలో వివిధ జిల్లాలకు చెందిన 16 మంది క్రీడాకారులతో పాటు కోచ్, మేనేజరు పోటీలలో పాల్గోనున్నారు. ఆరవ సారి జాతీయ పోటీలకు ఎంపికైన రామకృష్ణను విద్యుత్ శాఖ ఎస్ఇ టివియస్ఎన్ మూర్తి,రామచంద్రాపురం ఇఇ దాట్ల శ్రీధర్ వర్మ, మండపేట ఏడిఇ జి తిరుమల రావు,ఇతర అధికారులు, సహచర ఉద్యోగులు అభినందించారు.

# మిస్టరీగానే మిగిలిన హత్య

## - సంవత్సరం గడిచినా లభించని హంతకుల ఆచూకీ
## - పోలీసులకు సవాల్ విసిరిన వాలంటీర్ జనపా కేసు

**అయినవిల్లి, జూన్ 7 ( ప్రభాత వార్త ) :** ఆ యువకుడు ఓ గ్రామ వార్డు వాలంటీర్... ఎప్పటిలాగానే తన విధులను ముగించుకుని ఇంటికి చేరిన ఆ వాలంటీర్ తన స్నేహితులతో కలిసి ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. స్నేహితులతో కలిసి వెళ్లిన ఆ వాలంటీర్ ఎప్పటికీ ఇంటికి చేరకపోవడంతో ఆందోళన చెందిన వాలంటీర్ కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో పోలీసులు అదృశ్యం కేసు నమోదు చేసిన రెండు రోజుల్లో కోటిపల్లి రేవు ఇసుక తెన్నులపై గుర్తు తెలియని మృతదేహం కనిపించడంతో సమాచారం అందుకున్న పోలీసులు వాలంటీర్ కుటుంబ సభ్యులతో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని క్షుణంగా పరిశీలించి వాలంటీర్‌గా గుర్తించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అమలాపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం రిపోర్ట్‌లో వాలంటీర్‌ను హత్య చేసినట్లు నిర్ధారణ కావడంతో అదృశ్యం కేసు కాస్తా హత్య కేసుగా నమోదు చేశారు. ఈ సంఘటన అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలంలో గత ఏడాది జూన్ నెలలో చోటు చేసుకుంది. అయినా ఈ కేసులో నేటికీ ఎటువంటి పురోగతి సాధించలేకపోయారు పోలీసులు. మండలంలోని అయినవిల్లి గ్రామం న్యూ కాలనీకి చెందిన గ్రామ వార్డు వాలంటీర్ జనిపల్లి దుర్గాప్రసాద్ అలియాస్ జనపా 2022 జూన్ 6న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి చేరకపోవడంతో కలత చెందిన వాలంటీర్ దుర్గాప్రసాద్ భార్య శ్రావణి సంధ్య 2022 జూన్ 8న అయినవిల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. తొత్తరమూడి గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు తన భర్తను ఇంటి నుంచి తీసుకెళ్ళారని ఆ ఫిర్యాదులో పేర్కొంది. ఈ నేపథ్యంలో అదృశ్యం కేసు నమోదు చేశారు. అయినవిల్లి పోలీసులు. ఈ నేపథ్యంలో కోటిపల్లి రేవు ఇసుక తెన్నులపై గుర్తు తెలియని మృతదేహం కనిపించిందంటూ పోలీసులకు సమాచారం అందింది. వాలంటీర్ జనపా కుటుంబ సభ్యులతో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని క్షుణంగా పరిశీలించి వాలంటీర్ దుర్గాప్రసాద్‌గా గుర్తించారు కుటుంబ సభ్యులు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అమలాపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు పోలీసులు. కాగా పోస్టుమార్టం రిపోర్టులో వాలంటీర్ దుర్గాప్రసాద్‌ను గొంతు నులిమి హత్య చేసినట్లు నిర్ధారణ కావడంతో 2022 జూలై 29న హత్య కేసుగా నమోదు చేశారు అయినవిల్లి పోలీసులు. ఈ కేసులో అనుమానాస్పదంగా ఉన్న పలువురు యువకులను పలు రకాలుగా విచారించినా వాలంటీర్ దుర్గాప్రసాద్ ను హత్య చేసింది ఎవ్వరన్నా విషయాన్ని నేటికీ పోలీసులు తెలుసుకోలేకపోయారు. నేరస్థలం కోటిపల్లి రేవు శివారు పెదహరిజన పేట ఎదురుగా ఇసుక తెన్ను వద్ద వాలంటీర్ దుర్గాప్రసాద్ మృతదేహం లభించింది.ఆచోట పోలీసులు ఎంత గాలించినా ఎటువంటి ఆధారాలు లభించలేదు. మృతుడు దుర్గాప్రసాద్‌కు ఎటువంటి నేర చరిత్ర లేదని పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. దుర్గాప్రసాద్‌ను ఎందుకు హత్య చేసారన్నది పోలీసులకు అంతుపట్టడం లేదు. ఏడాది గడిచినా వాలంటీర్ దుర్గాప్రసాద్ హత్యకేసులో ఎటువంటి పురోగతి సాధించలేకపోడంపై పోలీసుల తీరుపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా దుర్గాప్రసాద్‌ను హత్య చేసిన హంతకులను గుర్తించి వారికి తగిన శిక్ష విధించాలని వాలంటీర్ దుర్గాప్రసాద్ కుటుంబ సభ్యులు కోరుతున్నారు.




# నిబంధనలకు నీళ్ళు..!

(5వ పేజీ తరువాయి)

దోపిడీ ఒక ఎత్తయితే, అసలు ల్యాబ్‌ల నిర్వహణలో కనీస నిబంధనలు పాటించకపోవడం ఆందోళనకరంగా మారుతోంది. అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా 750 వరకూ ల్యాబ్‌లు ఉన్నట్టు అంచనా. వీటిలో రూరల్ ప్రాంతంలోనే 500 వరకూ ఉంటాయని సమాచారం. వీటిలో చాలా ల్యాబ్‌లు నిబంధనలు పాటించడం లేదని, పూర్తిస్థాయి అనుమతి పత్రాలు లేకుండానే ల్యాబ్‌లు నడుపుతున్నారనే ఫిర్యాదులున్నాయి. ప్రధానంగా బయో వేస్ట్ మేనేజ్‌మెంట్ విషయంలో చాలా ల్యాబ్‌లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయనే ఆరోపణలున్నాయి. అలాగే అర్హతలు లేని వారిని తక్కువ జీతాలిచ్చి ల్యాబ్ టెక్నీషియన్స్‌గా పెట్టుకోవడం, వారితోనే పరీక్షలు చేయించడం వల్ల, అలాంటి రిపోర్టులను కొందరు వైద్యులు పరిగణనలోకి తీసుకోవడం లేదని తెలిసింది.

**ల్యాబ్ పెట్టుకోవాలంటే...**

ల్యాబ్ పెట్టుకోవాలంటే అనేక అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. డిఎంఎల్‌టి, ఎంఎస్సీ ఎంఎల్‌టి, బీఎస్సీ ఎంఎల్‌టీ తదితర అర్హతలు కలిగిన వారు ల్యాబ్ పెట్టుకోవడానికి అవకాశం ఉంటుంది. వివిధ శాఖల నుంచి పూర్తి స్థాయి అనుమతి పత్రాలు, తనిఖీలు పూర్తి చేసిన తర్వాత మాత్రమే డిఎంహెచ్‌ఓ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ జారీ చేస్తారు. ఇది వచ్చిన తర్వాతే ల్యాబ్‌ను అధికారికంగా ప్రారంభించాలి. చాలామంది అన్ని అనుమతులు రాకపోయినా ఏదోలా సర్దుబాటు చేసేసి ల్యాబ్‌లను ప్రారంభిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ముందుగా ఆయా గ్రామాల పంచాయతీ, మున్సిపల్ పర్మిషన్ (ట్రేడ్ లైసెన్స్) పొందాల్సి ఉంటుంది. పొల్యూషన్ బోర్డు నుంచి అనుమతి సర్టిఫికెట్ ఉండాలి. బయో మెడికల్ వేస్ట్ రూల్స్ కంప్లీట్‌గా ఫాలో అవ్వాలి. దీనికి సంబంధించి అనుమతి సర్టిఫికెట్ ఉండాలి. ఎమ్‌డి పాంథాలజిస్టు సర్టిఫికెట్ కూడా ఉండాలి.

ఫైర్ సేఫ్టీ జాగ్రత్తలు తీసుకోవాలి. ఇలా ఆయా శాఖల నుంచి అనుమతి సర్టిఫికెట్లన్నీ వచ్చిన తర్వాత వాటిని దరఖాస్తుతో పాటు డిఎంహెచ్‌ఓ కార్యాలయంలో సబ్‌మిట్ చేయాల్సి ఉం టుంది. చాలామంది కీలకమైన కొన్ని శాఖల అనుమతులు లేకుం డానే ల్యాబ్‌లు నిర్వహిస్తూ యథేచ్ఛగా దోచుకుంటున్నారనే విమర్శ లు ఉన్నాయి. ఇక ల్యాబ్ పరీక్షల పేరుతో ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్న చార్జీలపై తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా వైద్య, ఆరోగ్య శాఖాధికారులు వీటిపై దృష్టి పెట్టాల్సి ఉంది.

## మహానాడు కార్యకర్తల కష్టం వల్లే విజయవంతం అయ్యింది : గంటి హరీష్ మాధుర్



**అమలాపురం టౌన్, జూన్ 7 (ప్రభాతవార్త) :** అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం టిడిపి కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు మరియు అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ అయితాబత్తుల ఆనందరావు అధ్యక్షతన నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పార్లమెంట్ ఇంచార్జ్ గంటి హరీష్ మధుర్, అసెంబ్లీ నియోజకవర్గం అబ్జర్వర్ పెచ్చెట్టి బాబు, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి పెచ్చెట్టి చంద్రమౌళి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సమావేశంలో ఆనందరావు మాట్లాడుతు మొన్న జరిగిన మహానాడు చూసి వైసీపీ నాయకులకు భయం పట్టుకుందని, చంద్రబాబుకి అసెంబ్లీలో జరిగిన అవమానానికి మళ్ళీ ముఖ్యమంత్రిగానే సభలోకి అడుగు పెడ్తానని శపథం చేసి గౌరవ సభ అనే పేరుతో కార్యక్రమం చేశామని. వైసీపీ ప్రభుత్వం ఇస్తానుసరంగా ధరలు పెంచినందుకు బాదుడే బాదుడు అనే కార్యక్రమం చేశామని. తరువాత ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం చేశామని, మొన్న మహానాడులో భవిష్యత్ గ్యారెంటీ అని మహిళలకు పెద్దపీట వేస్తూ ఐదు పధకాలతో మొదటి విడత మేనిఫెస్టో విడుదల చేసారని, మహిళలందరికీ ఆర్టీసీ బస్సుల్లో టిక్కెట్ లేని ప్రయాణం మేనిఫెస్టోను పూర్తి స్థాయిలో ప్రజలలోకి తీసుకుని వెళ్లాలని నాయకులను కోరారు. హరీష్ మధుర్ మాట్లాడుతు అన్న ఎన్టీఆర్ శతదినోత్సవ వేడుకలు రాజమహేంద్రవరంలో ఘనంగా జరిగాయి అని ఎండను, వర్షాన్ని సైతం లెక్కచేయకుండా కార్యకర్తలు నాయకులు పాల్గొని ఘన విజయం చేసారని అందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.జగన్ అమ్మఒడి పద్ధకం ఒక అబద్దపు హామీ అని. ఎన్నికల ముందు ఇంట్లో ఎంతా మంది పిల్లలు ఉన్న ఒక్కొక్కరికి రూ.15000 ఇస్తానని చెప్పి వైసీపీ అధికారంలోకి రాగానే మాట మర్చి ఇంట్లో ఒక్క ఒక్క విద్యార్థికి మాత్రమే అమ్మఒడి ఇస్తూ ప్రజలను మోసం చేసారని.నాడు మాట తప్పను మడమ తిప్పను అని నేడు ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా మాట తప్పారు అని విమర్శించారు. రమణ బాబు మాట్లాడుతు జగన్ ప్రభుత్వం ప్రతి సంవత్సరం జాబ్ క్యాలండర్ విడుదల చేస్తానని చెప్పి ఇప్పటివరకు ఒక్క ఉద్యోగం నోటిఫికేషన్ ఇవ్వకూడదు ప్రజలను మోసం చేసాడని.. చంద్రబాబు నాయుడు యువతకు మేలు కలిగేలా నిరుద్యోగులకు నెలకు 3000 ఇస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చారని అన్నారు. పెచ్చెట్టి బాబు మాట్లాడుతు చంద్రబాబు నాయుడు మొదట విడతలో అద్భుతమైన హామీలు ఇచ్చారని. భవిష్యత్తు గ్యారంటీ అంటూ 18 ఏళ్ల నిండిన ఆడబిడ్డకి నెలకు 1500 రూపాయలు ఇస్తూ మహా శక్తిగా పేరు పెట్టారని తల్లికి వందనం పేరుతో ప్రతి ఒక్కరికి ఏడాదికి 15,000 ఇస్తారని, దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడుసు గ్యాస్ సిలిండర్లు ఉచితమన్నారు. పెచ్చెట్టి చంద్రమౌళి మాట్లాడుతూ మేనిఫెస్టోలో బీసీలకు రక్షణ చట్టం అని తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ సుభాష్ చంద్రబోస్, మల్లుల పోలయ్య, మాజీ ఎమ్మెల్యే చల్లా జగదీశ్వరి, అల్లాడ సోంబాబు, కర్రీ రామస్వామ, దెందులూరి వాసరాజు, మాకిరెడ్డి పూర్ణిమ, బడుగు సత్యనారాయణ, పెచ్చేటి విజయలక్ష్మి, మట్టా మహాలక్ష్మి ప్రభాకర్ రావు, నల్ల స్వామి, కుసుమ సూర్య మోహన్ రావు, అధికారి జయ వెంకటలక్ష్మి, వేగిరాజు వెంకటరాజు, వలవల శివరావు, గొల్లకొటి చిన్న, బొర్రా ఈశ్వరరావు, ఈతకోట నాగేశ్వరరావు, గుత్తుల నాగేశ్వరరావు, లంకె భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

## హజ్ యాత్రకు భారీగా తరలి వెళ్తున్న ముస్లింలు

**గన్నవరం, జూన్ 7 (ప్రభాతవార్త) :** హజ్ యాత్రకు ముస్లింలు భారీగా తరలివెళ్తున్నారు. గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి ఉదయం 9 గంటలకు ఏస్ జి 5007 విమానం ప్రారంభం కానుంది. 170 మంది ప్రయాణికులతో నేరుగా జెడ్డాకు విమానం చేరుకోనుంది. 41 రోజుల పవిత్ర హజ్ యాత్రను ముగించు కుని జూలై 17న తిరిగి హాజీలు ఏపీకి రానున్నారు. అన్ని జిల్లాల నుంచి యాత్రికులను విజయవాడ తీసుకొచ్చేందుకు వాల్వో బస్సులు ఏర్పాటు చేశారు. హైదరాబాద్, బెంగళూ రుతో పోలిస్తే విజయవాడ నుంచి హజ్ యాత్రకు వెళ్లే 1,813 మందిపై తలో రూ.83 వేల అదనపు భారం మోపుతున్నారు. సీఎం జగన్ దృష్టికి తీసుకెళ్లిన వెంటనే అదనపు భారాన్ని ప్రభుత్వమే భరించేలా నిర్ణయం తీసుకున్నారు. హాజీలకు రూ.14.51 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది.


**GOVERNMENT OF PUDUCHERRY**
**YANAM DIVISION**
**PUBLIC WORKS DEPARTMENT, YANAM**
**No.120/PW/EE/DB/YNM/2022-23 date 07-06-2023**
**PRESS NOTICE FOR E-TENDER**

On behalf of the President of India, tenders are invited through e-tendering by the Executive Engineer, Public Works Department, Yanam for 08 Nos of Civil works of Tender No. 04, 05, 06, 07, 08, 09, 10, and 11/ EEY/2023-24 from the contractors/firms, who are having valid ikey and Digital Signature Certificate and registered in Puducherry State, PWD by verifying the tender is assigned for each work from website https:// pudutenders.gov.in

1) Tenders can be downloaded from 09-06-2023 at 10.00 A.M onwards.
2) The date and time of receipt of tenders on or before 16-06-2023 up to 4.00 P.M.

Further details can be seen at e-procurement website https://pudutenders.gov.in from 09-06-2023 at 10.00 A.M onwards and may contact Public Works Department, Yanam during Office hours.

**EXECUTIVE ENGINEER**
**YANAM DIVISION P.W.D., YANAM**


Print and Published Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajahmahendravaram - 533 103, Phone : 2469407, 2469408, RNI No. 64863/96, Editor: Damerla Sai Baba, Responsible for election of News-under the PRB Act. Regd.No. H/SD/337/90-11 Air Surcharge : Delhi : 40Ps



# మాసివ్ సెట్‌లో పాట చిత్రీకరణ

మెగాస్టార్ చిరంజీవి, మెహర్ రమేష్ కాంబినేషన్‌లో వస్తున్న తొలి చిత్రం భోళాశంకర్.. మ్యూజికల్ ప్రమోషన్స్ ఇటీవల మొదటి పాట భోళా మానియాతో ప్రారంభమయ్యాయి.. ఈ పాటకు అద్భుత స్పందన వచ్చిది. మహతి స్వరసాగర్ ఈ అవకాశాన్ని పూర్తిగా ఉపయోగించుకుని ఫుల్ టాపింగ్ మాస్ నంబర్‌ను స్కోర్ చేశారు. రామబ్రహ్మం సుంకర అత్యంత ప్రతిష్టాత్మకంగా భారీ వ్యయంతో నిర్మిస్తున్నారు.. చిత్రీకరణ తుది దశు చేరుకుంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో వేసిన భారీ సెట్‌లో చిరంజీవి, తమన్నా, కీర్తిసురేష్ ఇతర నటీనటులపై ఓ డ్యాన్స్ నెంబర్‌ను షూట్ చేస్తున్నారు.. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ అందిస్తున్నారు.. అనిల్ సుంకర ఎకే ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తోంది.. ఈచిత్రం ఆగస్టు 11న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

# రాహుల్ విజయ్ మూవీ నుంచి తాజ్ లుక్



గీతా ఆర్ట్స్ అనుబంధ సంస్థ జిఎ2 పిక్చర్స్ మరో సరికొత్త చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రావటానికి సన్నాహాలు చేస్తున్నారు. తేజ మర్ని దర్శకత్వంలో బన్నీవాసు నిర్మాణంలో ప్రొడక్షన్‌నెం 8ని హైదరాబాద్ ఫిల్మ్‌నగర్‌లో పూజా కార్యక్రమాలతో లాంఛ నంగా ప్రారంభించారు.. అల్లు అరవింద్ సమర్ప ణలో ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.. ఈచిత్రంలో శ్రీకాంత్, వరలక్ష్మీశరత్‌కుమార్, రాహుల్ విజయ్, శివాని రాజశేఖర్, మురళీకృష్ణ, బెనర్జీ, పవన్‌తేజ్ కొణిదెల నటిస్తున్నారు. కాగా రాహుల్ విజయ్ పుట్టినరోజుసందర్భంగా చిత్రం యూనిట్ ఒక పోస్టర్‌ను విడుల చేసింది.. రాహుల్ కు బర్త్‌డే విషెస్ చెబుతూ, విడుదలైన ఈపోస్టర్ ఆసక్తికరంగా ఉంది.. పోలీసు డ్రెస్ ధరించిన లుక్‌లో కన్పిస్తున్న రాహుల్ విజయ్‌ను చూస్తుంటే పెద్ద మిస్టరీని చేదించే కథలా అన్పిస్తోంది. ఈచిత్రానికి సంబంధించి మరిన్నివివరాలను త్వరలో తెలియజేయనున్నారు.

# ఒడిసా రైలు ప్రమాద మృతుల కుటుంబాల సహాయనిధికి 'అనంత' కలెక్షన్స్



ప్రశాంత్‌కార్తీ హీరోగా నటిస్తూ నిర్మించి చిత్రం 'అనంత' ఈచిత్రానికి సంబంధించి తెలుగు రాష్ట్రాల్లో ని థియేటర్ల నుంచి వచ్చిన ప్రతి రూపాయి (థియేటర్ ఖర్చులు పోను), ఇటీవల ఒడిస్సా రైలుప్రమాద బాధిత కుటుం బాల సహాయ నిధికి ఇవ్వనున్నామని ఆయన తెలిపారు. గతంలో రామ్ చరణ్ ధృవ, చెక్ రాం గోపాల్‌వర్మ కొండా చిత్రాల్లో నటించిన

## -హీరో, నిర్మాత ప్రశాంత్‌కార్తీ

